
ప్రజాశక్తి

మంగళవారం 15 ఆగస్టు 2023 | 8 పేజీలు



తిరుపతి



చిత్తూరు

టిటిడి హైలెవల్ కమిటీలో కీలక నిర్ణయం

కాలినడక భక్తులకు చేతికర్ర

దివ్యదర్శనం టోకెన్లు ఇక తిరుపతిలోనే : చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి

ప్రజాశక్తి- తిరుమల: టిటిడీ కొత్త చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అలా బాధ్యతలు చేపట్టగానే ఇలా సమస్యలు వచ్చి పడుతున్నాయి. వెంటనే.. భూమన తన మార్క్ నిర్ణయాలు తీసుకునే సమయం వచ్చిందని హైలెవల్ మీటింగ్ పెట్టేశారు. వెంటనే.. సంచలనం లాంటి నిర్ణయం తీసుకున్నారు.

తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తులకు ఎలాంటి అపాయం కలగకుండా వారి ప్రాణరక్షణే ధ్యేయంగా పలు నిర్ణయాలు తీసుకున్నామని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. కాలినడక మార్గాలు, ఘాట్‌లలో యాత్రికుల భద్రత దష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై సోమవారం సాయంత్రం తిరుపతిలోని శ్రీపద్మావతి విశ్రాంతి గహంలో టీటీడీ ఈవో, ఎస్పీ, అటవీ శాఖ, జిల్లా జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. అనంతరం చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాల్లో ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మాత్రమే 12 ఏళ్లలోపు చిన్నపిల్లలను వారి తల్లిదండ్రులతో సహా అనుమతిస్తామన్నారు. పెద్దవారిని రాత్రి 10 గంటల వరకు అనుమతిస్తామని చెప్పారు. నడకదారి భక్తులకు సహాయకారిగా ఉండేలా ప్రతిఒక్కరికీ చేతి కర్ర ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఘాట్ రోడ్లలో ఉదయం 6

2 లో



విలేకర్ల సమావేశంలో టిటిడి చైర్మన్ భూమన


కాలినడకన బోనులో పడ్డ చిరుత

ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలో కాలినడకన భక్తులకు జంతువుల బెడద తప్పడం లేదు. ఇప్పటికే చిరుత సంచారంతో భక్తులు భయంగా భయంగా ఒక్కో మెట్టు ఎక్కుతుండగా.. తాజాగా నడకమార్గంలో ఎలుగుబంటి హల్‌చల్ చేసింది. ఈనెల 14వ తేదీ ఉదయం శ్రీవారి మెట్టు నడకమార్గంలో భక్తులకు ఎలుగుబంటి కనిపించింది. ఎలుగును చూడగానే భయంతో పరుగులు పెట్టారు. 2000 మెట్టు దగ్గరకు వెళ్లాక ఎలుగుబంటి కనిపించిందని భక్తులు తెలిపారు. ఈవిషయాన్ని అధికారులకు తెలియజేశారు. దీంతో అలర్ట్ అయిన

2 లో



శ్రీహరికోటకు చేరిన ఆదిత్య- ఎల్1 ఉపగ్రహం



ప్రజాశక్తి- సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ వచ్చే నెల మొదటి వారంలో ప్రయోగించనున్న ఆదిత్య-ఎల్1 ఉపగ్రహం షార్ సెంటర్‌కు చేరుకుంది. బెంగుళూరులోని యుఆర్‌రావు సాటిలైట్ సెంటర్లో సిద్ధం చేసిన ఆదిత్య- ఎల్1 ఉపగ్రహాన్ని కట్టుదిట్టమైన బందోబస్తు నడుమ ప్రత్యేక కంటైనర్లో సోమవారం తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని షార్ సెంటర్‌కు తీసుకురావడం జరిగింది. ఈ ఉపగ్రహాన్ని పిఎస్ఎల్‌విసి57 రాకెట్ ద్వారా ప్రయోగించనున్నారు.

మూడు రౌండ్లు తిరిగిన చంద్రయాన్- 3 మిషన్...

16 వ తేదికి నాలుగో రౌండు పూర్తి...

శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రం నుండి గత నెల 14 వ తేదీ ఇస్రో చంద్రయాన్-3 మిషన్‌ను విజయవంతంగా ప్రయోగించింది. ఈ చంద్రయాన్-3 మిషన్ ఇప్పుడు చంద్రుని చెంతకు చేరుకొని చందమామ చుట్టూ లూనార్ కక్షలో తిరుగుతూ ఉంది. చంద్రునికి చుట్టూ మూడవ రౌండు తిరగడం పూర్తి చేసింది. చంద్రునికి 150 కిలోమీటర్ల సమీప కక్షకు,177 కిలోమీటర్ల దూరపు కక్ష దగ్గరకు చేరుకుంది. ఇలా మరోమూడు సార్లు తిరిగిన తరువాత చంద్రుని పైకి ల్యాండ్ కావడం జరుగుతుంది. సోమవారం ఉదయం 11.50 గంటలకు చంద్రయాన్-3 మిషన్ చంద్రుని చుట్టూ తిరిగే మూడవ రౌండ్‌ను విజయవంతవంగా పూర్తి చేసింది. ఇక చంద్రుని కక్షలో నాలుగవ రౌండ్‌ను ప్రారంభించి ఈనెల 16 తేదీ ఉదయం 8.30గంటలకు పూర్తి చేయడం జరుగుతుంది.

(మొదటి పేజీ తరువాయి)

కాలినడకన బోనులో పడ్డ చిరుత



బోనులో పడిన చిరుతను జూకు తరలిస్తున్న టిటిడి ఫారెస్ట్ సిబ్బంది

అధికారులు ఎలుగు బంటి కోసం గాలిస్తున్నారు. భక్తులు భయపడకుండా ముందుసాగాలని.. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని టిటిడి ఈవో ధర్మారెడ్డి తెలిపారు. చిరుతను బోనులో బంధించిన తరువాత ఈవో మీడియాతో మాట్లాడారు. తిరుమల కాలినడక మార్గంలో ఈనెల 13వ తేదీ అర్థరాత్రి ఓ చిరుత బోనులో చిక్కిందని, చిన్నారి లక్షితను చంపేసిన చిరుత అదే కావచ్చని భావిస్తున్నామని, దాన్ని తిరుపతి జూకి తరలించి అక్కడ దానికి బ్లడ్ శాంపిల్ టెస్టులు చేసి.. చిన్నారిని చంపిన చిరుతపులి అదా, కాదా అన్నది తేల్చనున్నట్లు పేర్కొన్నారు.

ఇలాంటి సమయంలో మరో చిరుతపులి కనిపించిందనే ప్రచారం ఆందోళన కలిగిస్తోంది. 14వ తేదీన మరో చిరుత కనిపించిందని భక్తులు తెలిపారు. అలిపిరి నడక మార్గంలోని నామాల గవి ప్రాంతంలో వెళ్తున్న భక్తులకు చిరుత కనిపించింది. దీంతో వారు కేకలు వేస్తూ పరుగులు తీశారు. ఇప్పటికైతే చిరుత అక్కడ్నుంచి వెళ్లిపోయింది. కానీ మళ్లీ ఆ చిరుత వచ్చి ఎక్కడ్నుంచి వస్తుందో, దాడి చేస్తుందేమోనన్న భయం ఇప్పటికీ అక్కడున్న వారిని వెంటాడుతోంది. చిరుతల కోసం తిరుమలలో మొత్తం నాలుగు ప్రాంతాల్లో బోనులను ఏర్పాటు చేశారు. 13వ తేదీ కాలినడక మార్గాల్లో ఐదు ప్రదేశాల్లో అధికారులు 5 చిరుత పులుల పాద ముద్రలను గుర్తించారు. దీంతో కాలినడక మార్గాల్లో ఐదు పులులు తిరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ఆ క్రమంలోనే.. ఈ బోన్లు ఏర్పాట్లు చేశారు. అర్థరాత్రి ఒకపులి ఆల్రెడీ చిక్కింది. మిగతా 4 చిరుతల కోసం వేటాడుతున్నారు. పులులను ట్రాక్ చేసేందుకు తిరుమల నడక మార్గంలో 15 చోట్ల ట్రాకింగ్ కెమెరాలను కూడా ఏర్పాటు చేశారు. సుమారు 500 వరకు కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు.

టిటిడి హైలెవల్ కమిటీలో కీలక నిర్ణయం

కాలినడక భక్తులకు చేతికర్ర

గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే ద్విచక్ర వాహనాలను అనుమతిస్తామని తెలిపారు. భక్తుల రక్షణకు గాను అటవీశాఖ ఆధ్వర్యంలో నిపుణులైన అటవీ సిబ్బందిని నియమించుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భక్తులను గుంపులుగా పంపుతామని, వీరికి సెక్యూరిటీ గార్డులు భద్రతగా ఉంటారని చెప్పారు. సాధు జంతువులకు ఆహారపదార్థాలు అందించడాన్ని, అలాచేసే వారిపైనా, ఆహార పదార్థాలు విక్రయించే వారిపైనా చర్యలు తీసుకుంటామని వివరించారు. నడకదారుల్లో ఉన్న హోటళ్ల నుండి వ్యర్థాలు వదిలివేయకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. నడకదారుల్లో 500 కెమెరా ట్రాప్‌లు ఏర్పాటు చేశామని, అవసరమైతే డ్రోన్లను కూడా వినియోగిస్తామని తెలిపారు. వైల్డ్ లైఫ్ అవుట్ పోస్టులు 24/7 ఏర్పాటు చేసి అనిమల్ ట్రాకర్స్, డాక్టర్లను అందుబాటులో ఉంచుతామన్నారు. రోడ్డుకిరువైపులా 30 అడుగుల దూరం కనిపించేలా ఫోకస్ లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఫెన్సింగ్ ఏర్పాటుకు అటవీ శాఖ కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులు అధ్యయనం చేసి నివేదిక సమర్పిస్తారని, అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్రూరమగాలపై భక్తులకు అవగాహన కల్పించేందుకు అలిపిరి, గాలిగోపురం, ఏడో మైలు వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తామన్నారు. తిరుపతిలోని భూదేవి కాంప్లెక్స్, శ్రీవారి మెట్టు వద్ద రోజుకు 15 వేల దివ్యదర్శనం టోకెన్లు జారీ చేస్తున్నామని, మధ్యలో వీటిని స్కానింగ్ చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. దివ్యదర్శనం టోకెన్లు పొందిన భక్తులు రోడ్డు మార్గంలో కూడా తిరుమలకు వెళ్లవచ్చని చెప్పారు. ఈసమావేశంలో టీటీడీ ఈవో ఏవి.ధర్మారెడ్డి, అటవీశాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియ పాండే, జెఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ డీకే బాలాజీ, తిరుపతి సిసిఎఫ్ పి.నాగేశ్వరరావు, ఎస్వీ జూపార్క్ క్యూరేటర్ సి.సెల్వం, తిరుపతి డిఎఫ్ఓ జి.సతీష్, డిఎఫ్ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యలకు పరిష్కార వేదికగా 'స్పందన': ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పి రిషాంత్ రెడ్డి ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా ఎస్పి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్, అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరిత గతిన విచారణ జరిపి ఫిర్యాదు దారులకి న్యాయం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మొత్తం 25 ఫిర్యాదులు అందాగా వరకట్న వేదింపులు 1, కుటుంబ తగాదాలు 1, వేధింపులు 3, ఇంటి తగాదాలు 3, భర్త వేధింపులు 1, భూ తగాదాలు 9, ఆస్తి తగాదాలు 1, డబ్బు తగాదాలు 3, ఎఫ్.ఐ.ఆర్. 3 ఉన్నాయి.



స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

స్పందన కార్యక్రమంలో 10 వినతులు

నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో మొత్తం 10 వినతులు అందినట్లు నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. సమస్యలు పరిష్కరించాలని పలువురు నగర ప్రజలు వినతిపత్రాలు అందించారు. ప్రజల నుంచి అందిన వినతులపై శాఖాధిపతులు సత్వరం విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ 4, టీపీవో 4, రెవెన్యూ 2 చొప్పున మొత్తం 10 వినతులు అందాయి. నగర పాలక అధికారులు పాల్గొన్నారు.

మాతా శిశుమరణాలు పూర్తిగా తగ్గించాలి: డాక్టర్ రవిరాజు



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రవిరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ ఇతర శాఖల సమన్వంతో మాతాశిశు మరణాలు తగ్గించేందుకు ప్రణాళిక ప్రకారం కృషి చేయాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రవిరాజు అన్నారు. సోమవారం స్థానిక వైద్యఆరోగ్యశాఖ జిల్లా కార్యాలయంలో జూలైలో 10 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో చోటు చేసుకున్న 12 శిశు మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిరాజు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలోని హైరిస్క్ గర్భవతులకు అన్నీ పరీక్షలు నిర్వహించి ప్రణాళిక ద్వారా కాన్పుకు వారం రోజులు ముందుగా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి వారికి ఆర్థిక రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. తల్లికి అధిక రక్తపోటు, రక్తహీనత, పౌష్టికాహార లోపం వలన కాన్పు సమయంలో జరిగే శిశు మరణాలను వైద్యాధికారులు ముందస్తు ప్రణాళికల ద్వారా నివారించాలని, సరైన పద్ధతిలో కౌన్సిలింగ్ చేయాలని తెలిపారు. కాన్పు అయిన తరువాత వైద్యులు వైద్య సిబ్బంది బాలింతలను సందర్శించి తల్లీబిడ్డ ఆరోగ్య సమస్యలను గుర్తించి తగిన చికిత్సలు అందించి శిశు మరణాలు జరగకుండా చూడాలన్నారు.

స్పందనకు 56 ఫిర్యాదులు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: జిల్లా ఎస్పీ పరమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 56 ఫిర్యాదులు అందాయి. జిల్లా ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించి, సమస్యలకు సానుకూలంగా స్పందించి, ప్రతిఒక్కరి కేసువిషయాలను కూలంకశంగా అడిగి తెలుసుకొని, సంబంధిత పోలీస్‌స్టేషన్ల అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపారు. స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు, ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పీలు వెంకట్‌రావు అడ్మిన్, కులశేఖర్ లా ఆర్డర్, విమల కుమారి క్రైమ్, ఎస్బి డిఎస్పి గిరిధర్ పాల్గొన్నారు.



రోడ్లు, కాలువలపై దృష్టి సారిస్తున్నాం: కమిషనర్

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: తిరుపతి నగరంలో ప్రజలకి అవసరమైన రోడ్లు, కాలువలపై ప్రత్యేక దష్టి సారిస్తున్నామని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమంలో కమిషనర్ అర్జీలను స్వీకరించారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ హాజరైనారు. సంబంధిత అధికారులకు ఆయా సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకి అవసరమైన చోట్ల నూతన రోడ్లను వేయించడం, పాడైపోయిన రోడ్ల స్థానంలో తిరిగి కొత్తగా నిర్మించడం చేస్తున్నామని, అదేవిధంగా కాలువలు నిర్మించడం, కాలువల్లో పూడిక తీయించడం, పాడైన కాలువలను సరి చేయించడం చేస్తున్నామని, పెద్దపనులు చేపట్టేటప్పుడు అత్యవసరమైన పనులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదని అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ప్రారంభించనున్న దండి మార్చ్ ఆవిష్కరణ గురించి కమిషనర్ వివరిస్తూ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మాగాంధీ చేపట్టిన ఉప్పు సత్యాగ్రహం దండి మార్చ్‌ను ప్రతిబంబించేలా ముత్యాలరెడ్డి పల్లె కూడలిలో టిటిడి చైర్మెన్, మేయర్, కలెక్టర్, ఎస్పి చేతుల మీదుగా విగ్రహాల ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆర్టీసి బస్టాండ్ సమీపంలో నూతనంగా నిర్మించిన సామావాయి మార్గం ఎంట్రన్స్‌లో వంద అడుగుల జాతీయ జెండాను నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో టిటిడి చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరుగుతుందని కమిషనర్ వివరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కెఎల్.వర్మ, సేతుమాధవ్, సెక్రటరీ రాధిక, హెల్త్‌ఆఫీసర్ డాక్టర్ అన్వేష్, సిటీ ప్లానింగ్ అధికారులు శ్రీనివాసులు, బాలసుబ్రమణ్యం, మేనేజర్ చిట్టిబాబు, డీఈలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

వీరులకు వందనం

జెడ్‌పీలో జెండాల ప్రదర్శన



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అజాదీకి అమృత్ మహోత్సవాల్లో భాగంగా నా భూమి - నా దేశం, నేలతల్లికి నమస్కారం - వీరులకు వందనం కార్యక్రమాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి సీఈవో ప్రభాకరరెడ్డి జడ్పీ సిబ్బందితో కలసి జాతీయ జెండాను ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో కోఆర్డినేటర్ షన్ముగరావు, ఎంపిడిఓ బాలాజి, జిల్లా పరిషత్ పర్యవేక్షులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐఓసీఎల్‌కు ఎస్పీ శంఖుస్థాపన



ఐఓసీఎల్ ఫిల్లింగ్ సెంటర్ ఏర్పాటుకు శంఖుస్థాపన చేస్తున్న ఎస్పీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నూతనంగా నిర్మించబోతున్న శ్రీవరసిద్ధి వినాయక పోలీస్ వెల్ఫేర్ ఐఓసీఎల్ ఫిల్లింగ్ స్టేషన్‌కు సోమవారం జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. చిత్తూరు పట్టణంలోని దర్గా దగ్గర ఉన్న ఏఆర్. టాప్‌లైన్ పోలీస్ క్వార్టర్స్‌లో ఐఓసిల్ సహకారంతో పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఇంఛార్జి కలెక్టర్ డీకే బాలాజీ



ప్రజాశక్తి- తిరుపతి టౌన్: 77వ స్వాతంత్రం దినోత్సవ వేడుకలు ఈనెల 15వ తేదీ జరుగుతున్న సందర్భంగా జిల్లా ఇంఛార్జి కలెక్టర్ డికే.బాలాజీ సంబంధిత అధికారులతో కలిసి ముందస్తు ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఇంఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ 8 శకటాలు, వివిధ శాఖలకు చెందిన 13 స్టాల్స్ ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు స్వాతంత్ర్య ఉద్యమస్ఫూర్తి ఉట్టి పడేలా చేపట్టాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, జనరేటర్ ఏర్పాటు ఉండాలని ఏపీఎస్పీడీసీఎల్ వారిని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఎ, మెప్మా ద్వారా జీవనోపాదులు, బ్యాంకు లింకేజి కింద రూ.490.92లక్షల మెగా చెక్కును లబ్ధిదారులకు అందచేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి ఆర్డిఓ, కనకనరసారెడ్డి, డిఎంహెచ్ఓ శ్రీహరి, పిడిలు డిఆర్డిఏ జ్యోతి, రాధమ్మ, జిల్లా సమాచారపౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, అర్బన్ తహశీల్దార్ వెంకట రమణ, ఏపిడి ప్రభావతి పాల్గొన్నారు.

51 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

48 మంది స్మగ్లర్ల అరెస్టు

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్‌ఫోర్సు మూడు కేసుల్లో 51ఏ గ్రేడ్ ఎర్రచందనం దుంగలు, రెండు కార్లు, ఒక ఆటో, 6మోటారు సైకిళ్ల స్వాధీనంతో పాటుగా ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్న 48 మందిని స్మగ్లర్లను అరెస్టు చేసినట్లు టాస్క్ ఫోర్స్ డిఎస్పి చెంచుబాబు తెలిపారు. సోమవారం తిరుపతి నగర పరిధిలోని కపిలతీర్థం వద్ద గల ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక కార్యదళం కార్యాలయంలో డిఎస్పీ చెంచుబాబు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. డిఎస్పీ మాట్లాడుతూ మొదటి కేసు తిరుపతి జిల్లా లక్ష్మీపురం గ్రామసమీపంలో పెరుమాళ్లపల్లి ఫారెస్ట్ బీటు పరిధిలో కారులో ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తున్న తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరు తాలూకాకు చెందిన కె.కుమార్ (35)ను అరెస్టు చేశామన్నారు. అతని నుంచి 9 ఎర్రచందనం దుంగలు, ఒక కారును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రెండవ కేసులో అన్నమయ్య జిల్లా సానిపాయ రేంజి పరిధిలో సోమవారం ఉదయం సుండుపల్లి అటవీ ప్రాంతంలో చెక్ పోస్టుకు తూర్పువైపున కూంబింగ్ చేస్తుండగా, కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారన్నారని, వారిని చుట్టుముట్టి 21 ఎర్రచందనం దుంగలతో పాటు, 5 మోటారు సైకిళ్లు, ఒక కారును స్వాధనం చేసుకున్నామన్నారు. పట్టుబడ్డ వారు తమిళనాడు వేలూరు జిల్లాకు చెందిన దామోదరన్ పొన్నుస్వామి (36), శశికుమార్ జయపాల్ (27), షన్ముగం పొన్నుస్వామి (52), వేంకటేశన్ పెరుమాళ్ (35), దేవరాజ్ గోవిందస్వామి (27), మోహన్ (28), రాజేష్ రాజేంద్రన్ (24), రామకుమార్ దురైస్వామి (31), మురుగన్ కుప్పన్ (49), మణి చిన్నపయ్యన్ (29), అలగేశన్ చక్కరై (32), గోవిందరాజ్ మురుగేశన్ (25), చిన్నస్వామి (34), బాబు (18), గోపి సర్కారై (30), తిరువన్నామలై జిల్లా జమునామత్తూరుకు చెందిన రామస్వామి (29), శంకర్ చిన్నస్వామి (32), వెంకటేషన్ (45), కర్నాటక కోలారు జల్లాకు చెందిన ఆర్.భాస్కర్ (30)లుగా గుర్తించామన్నారు. మూడవ కేసులో అన్నమయ్య జిల్లా బాలపల్లి రేంజిలోని సిద్దలేరు బేస్ క్యాంప్ వద్ద అరిమాను బండ సమీపంలో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు డ్రెస్సింగ్ చేస్తూ కనిపించారని వారిని చుట్టుముట్టగా వారి నుంచి 21 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరి నుంచి ఒక మోటారు సైకిల్, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇందులో 28 మంది స్మగ్లర్లను అరెస్టు చేయగా వారిలో తమిళనాడు వేలూరు జిల్లా సేలం ప్రాంతానికి చెందిన పళని (43), కల్లకురుచ్చి జిల్లా వెల్లిమలైకు చెందిన ఆండీ (40), జయకుమార్ (35), సేలం జిల్లా విజయకుమార్ (32), సెంథిల్ (36), రాజేంద్రన్ (30), మణి (26), కనకరాజ్ (28), ఆండీ (45), కామరాజ్ (30), మురుగేశన్ (39), పళని స్వామి (34), అన్నామలై (40), కుళ్లన్ ఆండీ (45), ఆర్ముగం (42), చిన్నపయ్యన్ (45), మాణిక్యం (30), మురుగేశన్ (37), వెంకటేష్ (36), కల్లకురిచ్చి జిల్లా మాణిక్యం(40), ధనపాలు(32), భాగ్యరాజ్ (34), అన్బళగన్ (43), అళగరాజ్ (33), మహాలింగం(43), లక్ష్మణన్ (45), తిరువళ్లూరు జిల్లాకు చెందిన పీకే.మురళి (33), చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలానికి చెందిన ఎన్.భాస్కర్ బాబు (39) ఉన్నారన్నారు. మొత్తం 51 దుంగలు 1588 కిలోలు ఉన్నాయని, విలువ సుమారు రూ.2కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేశామన్నారు. ఈకేసులను తిరుపతి టాస్క్‌ఫోర్సు పోలీసుస్టేషన్‌లో నమోదు చేశామని, సీఐ శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్లలో దాదాపు 50 మంది టాస్క్ ఫోర్సు సిబ్బంది పాల్గొన్నారని, వీరికి డీఐజీ సెంథిల్ కుమార్ రివార్డులు ప్రకటించారని డీఎస్పీ చెంచుబాబు తెలిపారు.



భూ రికార్డులు సిద్ధం చేయండి



ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: మండ లంలో త్వరలో చేపట్టనున్న భూముల రీసర్వే కోసం భూములకు సంబం ధించిన రికార్డులను పక్కాగా సిద్ధం చేయాలని తహశీల్దార్ భార్గవి తెలిపారు. ఆమె సోమవారం కార్యాలయంలో భూ ముల రీసర్వేపై వీఆర్వోలు, సచి వాలయాల సర్వే యర్లతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు చంద్రబాబునాయుడు, శివయ్య, ఆర్ఐ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

బడిబయట పిల్లల గుర్తింపు

పాఠశాలలో చేర్పించిన సీఆర్పీ



ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: బడికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉన్న మండలంలోని లక్ష్మీపురం గిరిజన కాలనీకి చెందిన విద్యార్థులు మహేష్, వెంకటేష్, అఖిల్, అల్లెయ్యలను సోమవారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, సీఆర్పీ ప్రసూన స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. పిల్లల తల్లి దండ్రులకు అవగాహన కల్పించారు.

మహారాజశ్రీ తిరుపతి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టుతో

ఐ.ఎ.నెం.516/2022, ఓ.ఎస్.నెం.291/2019

ఆర్.ఈశ్వరమ్మ భర్త ఆర్.క్రిష్ణయ్య ...పిటీషనర్/వాది

V/s

ఎ.వసంత (డైడ్) ఆమెకు వారసులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

ఐ.ఎ.నెం.516/2022 U/S 5 Limitation Act పిటీషన్ నందు 3,4,5 రెస్పాండెంట్స్‌కు నోటీసులు

ఆర్3) ఎ.మునిరామిరెడ్డి
ఆర్4) ఎ.విజయకుమార్ రెడ్డి తండ్రి ఎ.మునిరామిరెడ్డి
ఆర్5) ఎ.విష్ణుప్రియ భర్త సూర్యనారాయణ తండ్రి ఎ.మునిరామిరెడ్డి

అందరి నివాసం ఇ.నెం.5951, తారకరామానగర్, తిరుపతి టౌన్, పోస్ట్, మండలం, చిత్తూరు జిల్లా.

సదరు దావాను వాది దావాలోని 1,2 ప్రతివాదులపైన దావా సొమ్ము వసూలు నిమిత్తం వేసియున్నారు. సదరు దావా పెండింగ్‌లో ఉండగా 1వ ప్రతివాది చనిపోయినది. ఆమెకు వారసులుగా 3,4,5 ప్రతివాదులుగా సదరు దావా నందు సకాలంలో చేర్చనందున పై U/S 5 Limitation Act పిటీషన్ వేసియున్నాము. సదరు ఐ.ఎ.నెం.516/2022 నందు 22 రోజుల కన్‌డోన్‌డిలేని తోసిపుచ్చి సదరు 3,4,5 రెస్పాండెంట్స్‌ను. దావాలోకి తీసుకొనుటలో మీకు ఏదైనా అభ్యంతరములు ఉన్నయెడల 28.8.2023 తేదీన పై కనిన కోర్టుకు ఉదయం 10.30 గం॥లకు నేరులోగాని లేక వకీలు ద్వారా అయిననూ హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలసినది. లేనియెడల పై పిటీషన్ మీకు వ్యతిరేకంగా తీర్మానించబడును.

వాయిదా 28.08.2023

ఆవుల కీర్తిశేఖర్, బెల్లం వాసు
పిటీషనర్ తరపు న్యాయవాదులు, తిరుపతి

మహారాజశ్రీ తిరుపతి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టుతో

ఐ.ఎ.నెం.517/2022, ఓ.ఎస్.నెం.291/2019

ఆర్.ఈశ్వరమ్మ భర్త ఆర్.క్రిష్ణయ్య ...పిటీషనర్/వాది

V/s

ఎ.వసంత (డైడ్) ఆమెకు వారసులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

ఐ.ఎ.నెం.517/2022 U/S 22 Rule 9 & Section 151 CPC SETASIDE THE అబెట్‌మెంట్ నందు 3,4,5 రెస్పాండెంట్స్‌కు నోటీసులు

ఆర్3) ఎ.మునిరామిరెడ్డి
ఆర్4) ఎ.విజయకుమార్ రెడ్డి తండ్రి ఎ.మునిరామిరెడ్డి
ఆర్5) ఎ.విష్ణుప్రియ భర్త సూర్యనారాయణ తండ్రి ఎ.మునిరామిరెడ్డి

అందరి నివాసం ఇ.నెం.5951, తారకరామానగర్, తిరుపతి టౌన్, పోస్ట్, మండలం, చిత్తూరు జిల్లా.

సదరు దావాను వాది దావాలోని 1,2 ప్రతివాదులపైన దావా సొమ్ము వసూలు నిమిత్తం వేసియున్నారు. సదరు దావా పెండింగ్‌లో ఉండగా 1వ ప్రతివాది చనిపోయినది. ఆమెకు వారసులుగా 3,4,5 ప్రతివాదులుగా సదరు దావా నందు సకాలంలో చేర్చనందున సదరు ఐ.ఎ.నెం.517/2022 అబెట్‌మెంట్ పిటీషను వేసియున్నారు. సదరు అబెట్‌మెంట్ పిటిషను నందు 3,4,5 రెస్పాండెంట్స్ ను. దావాలోకి తీసుకొనుటలో మీకు ఏదైనా అభ్యంతరములు ఉన్నయెడల 28-8-2023 తేదీన పై కనిన కోర్టుకు ఉదయం 10.30 గం॥లకు నేరులోగాని లేక వకీలు ద్వారా అయిననూ హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపు కొనవలసినది. లేనియెడల పై పిటీషన్ మీకు వ్యతిరేకంగా తీర్మానించబడును.

వాయిదా 28.08.2023

ఆవుల కీర్తిశేఖర్, బెల్లం వాసు
పిటీషనర్ తరపు న్యాయవాదులు, తిరుపతి

మహారాజశ్రీ తిరుపతి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టుతో

ఐ.ఎ.నెం.518/2022, ఓ.ఎస్.నెం.291/2019

ఆర్.ఈశ్వరమ్మ భర్త ఆర్.క్రిష్ణయ్య ...పిటీషనర్/వాది

V/s

ఎ.వసంత (డైడ్) ఆమెకు వారసులు ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

ఐ.ఎ.నెం.518/2022 U/S 22 Rule 4 & 28 CRP LR పిటీషన్ నందు 3,4,5 రెస్పాండెంట్స్‌కు నోటీసులు

ఆర్3) ఎ.మునిరామిరెడ్డి
ఆర్4) ఎ.విజయకుమార్ రెడ్డి తండ్రి ఎ.మునిరామిరెడ్డి
ఆర్5) ఎ.విష్ణుప్రియ భర్త సూర్యనారాయణ తండ్రి ఎ.మునిరామిరెడ్డి

అందరి నివాసం ఇ.నెం.5951, తారకరామానగర్, తిరుపతి టౌన్, పోస్ట్, మండలం, చిత్తూరు జిల్లా.

సదరు దావాను వాది దావాలోని 1,2 ప్రతివాదులపైన దావా సొమ్ము వసూలు నిమిత్తం వేసియున్నారు. సదరు దావా పెండింగ్‌లో ఉండగా 1వ ప్రతివాది చనిపోయినది. ఆమెకు వారసులుగా సదరు ఐ.ఎ.నెం.518/2022 నందు 3,4,5 రెస్పాండెంట్స్‌ను. సదరు దావా నందు 1వ ప్రతివాది వారసులుగా 3, 4, 5 రెస్పాండెంట్స్ అయిన మిమ్ములను 3,4,5 ప్రతివాదులుగా దావాలోకి తీసుకొనుటలో మీకు ఏదైనా అభ్యంతరములు ఉన్నయెడల 28.8.2023 తేదీన పై కనిన కోర్టుకు ఉదయం 10.30 గం॥లకు నేరులోగాని లేక వకీలు ద్వారా అయిననూ హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపు కొనవలసినది. లేనియెడల పై పిటీషన్ మీకు వ్యతిరేకంగా తీర్మానించబడును.

వాయిదా 28.08.2023

ఆవుల కీర్తిశేఖర్, బెల్లం వాసు
పిటీషనర్ తరపు న్యాయవాదులు, తిరుపతి

IN THE COURT OF THE I[ST] ADDL. JUNIOR CIVIL JUDGE,CHITTOOR
O.S.No. 479 of 2022
&
O.S.No. 479 of 2022
I.A.No. 505 & 506 of 2022

Between:
B.Vinod Kumar ...Petitioner/Plaintiff
And:
B.Uma Maheswar & Another ...Respondents/Defendants

NOTICE TO THE 1[ST] DEFENDANT/ 1[ST] RESPONDENT

To:
1.B.Uma Maheswar,
S/o B.Doraswamy Reddy, residing at Thimmasanipalli Village, Iruvaram Post, Chittoor Mandal and District, AP

Sir, Please take notice that the above suit filed by the plaintiff against the defendants for declaring his right and title over the plaint schedule property and for grant of permanent injunction and filed petitions for ad-interim injunction in I.A.No's. 505 and 506 of 2022 and same is posted to **01-09-2023 at 10-30** AM either in person or through an Advocate and to raise your objections if any, failing which the matter will be decided in your absence as ex-parte.

Hearing Date : 01-09-2023

Sd/-V.LOKANADHA REDDY
Advocate for the plaintiff.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE OF PALAMANER
I.A.No. 334 of 2022
I.A.No. 335 of 2022
I.A.No. 336 of 2022
O.S.No. 41 of 2017

Between:
Pamuru Lalithamma and others ...Petitioners
And:
Krishnammagari Sraswathamma and others ...Respondents

NOTICE TO RESPONDENTS NO.5 AND 6

To:
R5.G.Pushpa, W/o G.Ravi, aged about 35 years,Hindu,Cultivation,
R6.Mulinti Balaji, S/o Late Mulinti Govinda swamy, aged about 30 years, Hindu, Cultivation, both are residing at Gantavooru Village,Palamaner Post, Gangavaram Mandal,Chittoor District

Sir, The above petitions filed against you in the above court and the same stands posted to **24-08-2023** for your appearance. If you did not appear on that date at 10-30 A.M in the said court either in person or through your advocate to answer,the matter will be decided exparte

Sd/-K.UPENDRAIAH
Advocate for petitioners
Place : Palamaner Date :14-08-2023

IN THE COURT OF THE HON'BLE X ADDL., DISTRICT JUDGE, TIRUPATI
Execution Petition No. 75 /2020
Arbitration Case. No. 91 /2011

Between:
M/s. Shriram Transport Finance Co., Ltd., Tirupati, rep., by its S.P.A. Holder Padmaraju Prudvi ..... Decree Holder
And:
1. Smt T. Rama
2. K. Subramanyam .... Judgment debtors

NOTICE TO J.Dr No.1 U/o XXI, R 54 C.P.C

To
T. Rama, S/o T. Balaiah, D.No.7-20/C, K.N. Kandriga Village, Iruguvai Post, Nindra Mandal, Chittoor District

Please take notice that the D.Hr filed the above E.P. against you for realization of the award/decree amount in the above Arbitration Case and the above E.P.is posted to your appearance before the above said Hon'ble Court on **31-08-2023 at 10.30 a.m.** either in person or through counsel. In the event of your failure to appear as aforesaid the matter will be decided as ex-Parte in your absence.

Hearing Date: 31-08-2023
Time: 10:30AM.

(By Order of the Court)
M.N. Mani, B.A.L., B.L.
Advocate for Petitioner/D. Hr

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: PUTTUR
I.P.NO.19 / 2022

Between: -
S. Prabhavathi & another ......Petitioners
And:-
T.Bharathi & others ....Respondents

NOTICE TO THE RESPONDENTS NO. 2 & 4 BY WAY OF PUBLICATION

To
1. M.Gnanendhar Reddy, (R.2) S/o, M.Pratap Reddy, D.No. 1-51, Jayanager Colony, Near CPI Office, Bairagipatteda, Tirupati Rural, Tirupati District,,
4. B.Venkatakrishna, (R.4) S/o, Not known, D.No.783, Lakshmipuram, Tirupati Rural, Tirupati District,,

Please take notice that, the petitioners has filed the above Insolvency petition against you and others for adjudication as insolvent and the same is posted to 22-08-2023 for your appearance, so you:are directed on that day i.e., 22-08-2023 at 10.30 a.m., before this Hon'ble court, either in person (or) through an Advocate and file your objections, if you fail to do so, the matter will be decided exparte against you.

This is the order of this Hon'ble court.
Sri GALI RAMESH, B.Com., B.L.,
Advocate for the Petitioner, Puttur.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE :: PUTTUR
I.A.NO.1 / 2021, O.S.NO.1 / 2021.

Between: -
Vyloor Dharmajamma and 3 others ....Plaintiffs
And:-
Vyloor Raviraj and 9 others ....Defendants

SUMMONS TO DEFENDANT NO.9 BY WAY OF PUBLICATION

To
K. Yoga Prasad, (D.9) S/o, M. Dorai Raj, residing at G. Bandapalli Village, Narigipalli Post, Chittoor District.

Please take notice that, the plaintiffs filed the above suit against you and others for partition, and also they have filed a petiton in I.A.No.1/2021 for temporary injunction and the same is posted to 26-09-2023 for your appearance and you are directed to appear on that day i.e., 26-09-2023 at 10.30 a.m. before the Hon'ble Senior Civil Judge's court Puttur, either in person (or) through an Advocate and file your objections, if any you have fail appear on that day, the matter will be decided exparte against you.

This is the order of this Hon'ble court.
Sri. GALI RAMESH, B.Com., B.L.,
Advocate for Plaintiffs, Puttur.

'ఫొటో జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతాం'



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సమాజంలో, పత్రికా రంగంలో ఫొటో జర్నలిస్టుల బాధ్యత చాలా కీలకమైందని.. ఫొటో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడుతామని తిరుపతి జిల్లా ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన రామాపురం లావణ్య కుమార్ తెలిపారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏపీయూడబ్ల్యూజే అనుబంధంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్రంలో జిల్లాల విభజన అనంతరం తిరుపతి జిల్లా నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళహస్తి గిరిబాబు అన్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా కె. రాధాకష్ణ, కార్యదర్శిగా ఆర్. లావణ్య కుమార్, కోశాధికారిగా ఎం.శివయ్య, ఉపాధ్యక్షులుగా కె.రాధాకష్ణ, సంయుక్త కార్యదర్శులుగా కె.భాస్కర్, బి.శ్రీనివాస ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా ఐఎస్డి ప్రసాద్, సి.కుమార్, కె.సాయికుమార్, టి.శ్రీనివాసులు, ఎం.ప్రవీణ్ కుమార్, పి.శేఖర్ లను కమిటీగా ఏర్పాటు చేశామన్నారు. తిరుపతి జిల్లా నూతన కమిటీని పలువురు అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ప్రసాద్, కార్యదర్శి నరేంద్ర పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగిస్తాం..!

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-పాకాల: పాకాలలోని భారతంమిట్ట 11వ క్రాస్ వద్ద సర్వేనెంబర్ 1126లో పూతలపట్టుకు చెందిన కుమార్‌రెడ్డి కాలువ పొరంబోకులో ఆక్రమించి గృహ నిర్మాణం చేస్తున్నాడు. దీనిపై సోమవారం ప్రజాశక్తిలో 'కాలువ ఆక్రమణలు తొలగేనా..!' అన్న శీర్షికన కథనం ప్రచురి తమైంది. వార్తా కథనానికి స్పందించిన తహశీల్దారు భాగ్యలక్ష్మి విచారణ చేపడుతున్నారు. వీఆర్‌వో, సర్వేయర్, ఇరిగేషన్ అధికారుల రిపోర్టుల మేరకు చర్యలు తీసుకుం టామని తెలిపారు.

రైల్వే పెన్షనర్స్ ఛైర్మన్‌గా హసన్ సాహెబ్



ప్రజాశక్తి-రేణిగుంట: రైల్వే పెన్షన్స్ అసోసియేషన్ రేణిగుంట బ్రాంచ్ ఛైర్మన్‌గా హసన్ సాహెబ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం పట్టణంలోని రైల్వే పెన్షన్ ఆఫీసులో జరిగిన సమావేశంలో ఎస్ హసన్ సాహెబ్‌ను బ్రాంచ్ ఛైర్మన్‌గా, అప్పరెడ్డిని వర్కింగ్ ఛైర్మన్‌గా, రాజేంద్రప్రసాద్‌ను జాయింట్ సెక్రటరీగా, రాజేంద్రను సహాయ కార్యదర్శిగా నియమిస్తూ చీఫ్ అడ్వైజర్ పాట్రన్ సంజీవరావు అభినందించారు. కార్యక్రమంలో డివిజనల్ ప్రెసిడెంట్ జయంత్ కుమార్, డివిజనల్ సహాయ కోశాధికారి ఆర్ఎస్ జ్ఞాన శేఖర్, వర్కింగ్ ఛైర్మన్ రామమూర్తి, జాయింట్ సెక్రెటరీ ఎన్ దశరథరామిరెడి పాల్గొన్నారు.

అందరి సహకారంతో దేశాభివృద్ధి



ప్రజాశక్తి-గూడూరు టౌన్: అందరి సహకారంతోనే దేశాభివృద్ధి సాధ్యమని.. విద్యార్థులు బాల్యం నుంచే దేశభక్తి, సేవాభావం కలిగి ఉండాలని.. స్వాతంత్ర్య సమర యోధులను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే వరప్రసాద్ అన్నారు. గూడూరు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయం నుండి మై ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వెయ్యి అడుగుల భారీ జాతీయ జెండా ర్యాలీని ఎమ్మెల్యే వరప్రసాద్ రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళి కలిసి ప్రారంభించారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పట్టణ పురవీధుల్లో ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎంతోమంది మహనీయులు పోరాటాలు చేసి ప్రాణాలర్పించారన్నారు. ఎమ్మెల్సీ మేరిగ మురళి మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వారిని ప్రతిఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, సీఐలు హజరత్‌బాబు, దశరథ రామారావు, వైసీపీ నాయకులు బత్తిని విజయ్ కుమార్, కోడూరు మీరారెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, తాళ్లూరు శ్రీనివాసులు, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

రూ.4.5 కోట్లతో జగనన్ననగర్‌లో మౌలిక సదుపాయాలు



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: స్థానిక వినాయకనగర్‌లోని జగనన్న నగర్‌లో రూ.4.5 కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. సోమవారం టిడ్కో నిర్మాణాలకు భూమి పూజ చేశారు. పనులు పూర్తి చేసి త్వరలోనే లబ్ధిదారులు ఇళ్లల్లో నివాసం ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఒక్క రూపాయికే రిజిస్ట్రేషన్ చేసి జగనన్న ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ హరి, వైస్ ఛైర్మన్లు జయప్రకాష్, శంకర్, కౌన్సిలర్లు, జిల్లా హౌసింగ్ అధికారులు, మున్సిపల్ డీఈలు, ఏఈలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

తుడా ఛైర్మన్‌గా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నియామకం



ప్రజాశక్తి-తిరుపతి టౌన్: తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (తుడా) ఛైర్మన్‌గా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపల్ అర్బన్ డెవలప్మెంట్ సెక్రటరీ శ్రీలక్ష్మి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులను విడుదల చేశారు. తుడా ఛైర్మన్‌గా ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పదవీ కాలం పూర్తి కావడంతో ఆ స్థానంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడైన చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ఇచ్చారు. తిరుపతి రూరల్ ఎంపీపీగా పదవిలో ఉన్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వచ్చే ఏడాది చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో పాటు తుడా ఛైర్మన్ పదవిని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన కుమారుడు మోహిత్ రెడ్డి ఇప్పించడం విశేషం. అతి చిన్న వయసులో పదవి చేపట్టనున్నారు. వారంలో పదవీ బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది.

పెద్దిరెడ్డిని విమర్శించడం తగదు



ప్రజాశక్తి - బాలాయపల్లి : పెద్దిరెడ్డిని విమర్శించే హక్కు టీడీపీ నాయకులకు లేదని వైసీపీ నాయకురాలు రాయి దేవికాచౌదరి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఆమె నివాసంలో టిడిపి నాయకులు అనుచిత వ్యాఖ్యలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. చంద్రబాబు ర్యాలీని పోలీసులు అడ్డుకుంటే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మలను వెంకటగిరిలో తగలబెట్టి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. వైసీపీపై దుష్ప్రచారం చేయడం మంచిది కాదని హెచ్చరించారు. కార్యక్రమంలో బాలాయపల్లి సహకార సంఘం అధ్యక్షుడు రాంబాబు, మాజీ సైనికుడు కోటేశ్వరరావు, సర్పంచి చెంచు కృష్ణయ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దళితులపై కత్తితో దాడి



ప్రజాశక్తి-గూడూరు టౌన్: బాలాయపల్లి మండల పరిధిలోని అంబలపూడి దళితవాడలో ప్రభుత్వ అనాధీనం భూమిలో తాతల కాలం నుండి 11 దళిత కుటుంబాలు సాగు చేపడుతున్నారు. సోమవారం సాయంత్రం అశోక్ నాయుడు అనే వ్యక్తి సాగు చేసుకుంటున్న పొలం వద్దకు వచ్చి గుండాల ఫణి , బి పుల్లయ్య , బి వెంకయ్యలపై కత్తితో బెదిరించి దాడి చేశారు. గాయాలు పాలైన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను సిపిఎం నాయకులు జోగి శివకుమార్, బి.వి. రమణయ్య రాత్రి పరామర్శించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వారి భూములు వారికే చెందేలా చర్యలు తీసుకోవాలని .. నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'మురళీనాయుడూ.. సంస్కారం నేర్చుకో..!'



ప్రజాశక్తి-తొట్టంబేడు: 'గాలి మురళీనాయుడూ... మొదట నువ్వు సంస్కారం నేర్చుకో. నీ కంటే నేను పెద్ద వాడిని. అయినా నన్ను పేరు పెట్టి సంబోధించావు. నాకు చదువు లేకపోయినా సంస్కారం ఉంది. నీవు ఎల్ఎల్ బీ చేశావు. న్యాయవాదివి. పెద్దలను ఎలా మాట్లాడాలో తెలియదా..? నీ ప్రవర్తన వల్ల తొట్టంబేడు మండలంలో తెలుగుదేశం పార్టీ భ్రష్టు పట్టి పోయింది' అని వైసీపీ మండల కన్వీనరు ఉన్నం వాసుదేవనాయుడు అన్నారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ నేత గాలి మురళీనాయుడు తనను వ్యక్తిగతంగా విమర్శించడం బాధాకరమన్నారు. దివంగత మంత్రి బొజ్జల గోపాలకష్ణారెడ్డి సతీమణి బొజ్జల బందమ్మను తాను ఇటీవల కలిసిన మాట వాస్తవమేనన్నారు. బొజ్జల బృందమ్మ ఓ వేడుకకు హాజరు కాగా... తాను కూడా వేడుకకు వెళ్లి అనుకోకుండా కలిశానే తప్ప అందులో ఎలాంటి రాజకీయం లేదన్నారు. ఎదుటి వ్యక్తిని గౌరవించాలనే ఉద్దేశంతో బొజ్జల బందమ్మతో మాట్లాడాను తప్ప... అందులో ఎలాంటి వేరే ఉద్దేశం లేదన్నారు. దీనికి గాలి మురళీనాయుడు రాజకీయాలు ఆపాదించడం ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు.

ఒప్పంద అధ్యాపకులకు న్యాయం చేయాలి



క్యాంపస్: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశ్వవిద్యాలయాల్లో ఒప్పంద అధ్యాపకులకు యూజీసీ నిబంధనల ప్రకారం గౌరవ వేతనం ఇచ్చే విధంగా అమలు చేసే 110 జీవోను అమలు చేయాలని.. అలాగే అకడమిక్ కన్సల్టెంట్ల డెసిగ్నేషన్ను అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంటాక్ట్‌గా మార్చాలని, ప్రతి సంవత్సరం వారు చేసిన సేవకు గాను ప్రతిఫలంగా రూ.వెయ్యి పెంచుతూ జీవో 110 ఇవ్వడం జరిగింది. ఇప్పటివరకు శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో 110 జీవో అమలు కాలేదని, పలుమార్లు జీవో అమలు చేయాలని వర్సిటీ ఉన్నతాధికారులకు విన్నవించామని అకడమిక్ కన్సల్టెంట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కల్లూరి కిషోర్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఐ ఎస్ కిషోర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విసి చాంబర్ ను సోమవారం ఆ సంఘం నేతల ఆధ్వర్యంలో ముట్టడించారు.

విద్యుత్‌షాక్‌తో కార్మికుడి మృతి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం విద్యుత్ షాక్ తో నరేంద్ర (35) అనే బదులు పారిశుధ్య కార్మికుడు మృతి చెందాడు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మనోరమ అనే ప్రైవేటు ఏజెన్సీ తరపున లక్ష్మి అనే మహిళ ఒప్పంద ప్రాతిపదికన పని చేసేది. ఈమె అనారోగ్యానికి గురి కావడంతో లక్ష్మికి బదులుగా శ్రీకాళహస్తి మండలం పెంకులపాడుకు చెందిన సుబ్బమ్మ కుమారుడు నరేంద్ర ఆలయానికి వచ్చి బదులు పని చేసేవాడు. మనోరమ ఏజెన్సీ వారు ఇచ్చే వేతనాన్ని చెరో సగం తీసుకునే వారు. ఇలా సుమారు ఏడాదిగా జరుగుతోంది. ఇదిలా ఉండగా సోమవారం మధ్యాహ్నం నరేంద్ర స్వీపింగ్ మెషీన్ తీసుకుని శుభ్రం చేసేందుకు వెళుతుండగా శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోని కాలభైరవ స్వామి సమీపంలోని యాగశాల వద్ద యంత్రానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో నరేంద్ర విద్యుత్ షాక్ గురై అక్కడే పడి పోయాడు. కింద బండలపై పడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. ఇది గమనించిన ఆలయ సిబ్బంది వెంటనే అతనిని శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆలయం లోపలే నరేంద్ర మతి చెందాడని కొందరు చెబుతుండగా, మార్గమధ్యంలో చనిపోయాడని ఆలయ వర్గాలు చెబుతున్నాయి. కాగా ఏరియా ఆస్పత్రిలో ఉన్న నరేంద్ర భౌతిక కాయాన్ని ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పరామర్శించారు. నరేంద్ర అంతిమ సంస్కారాలకు రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. వారి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కాగా సీపీఎం నేతలు అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య కలసి ఏరియా ఆస్పత్రి వద్దకు వెళ్లి నరేంద్ర భౌతిక కాయాన్ని పరామర్శించారు. నరేంద్ర కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు పిలుపు



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వాలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ స్వతంత్ర భారతదేశంలో ప్రజల హక్కులను కాలరాస్తున్నాయని స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో రాజ్యాంగ హక్కులను కాపాడుకునేందుకు పోరాట ఉద్యమాల్లోకి ప్రజలు రావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు పిలుపునిచ్చారు. ప్రజా చైతన్యం పేరుతో స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని స్థానిక వెంగళరావు కాలనీలో ఆట,పాట, మాట కార్యక్రమాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంగళరావు కాలనీ లోని ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం దడాల సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ ప్రజల ఆస్తులను దారా దత్తం చేస్తోందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజల మధ్య మత చిచ్చును రేపుతున్న మోడీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు పేద దళిత మహిళల సమస్యలపై స్పందించాలన్నారు. అర్హులైన వారికి ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు వాడ గంగరాజు, జానపద వృత్తి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు రామచంద్ర, మహిళా సంఘం నాయకురాలు అమ్ములు, వెంగళరావు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

యాదవులకు చట్టబద్ధత తీసుకురావాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి

ప్రజాశక్తి-పుంగనూరు: బీసీలలో అత్యధికంగా యాదవులు ఉన్నారని, కుల గణన చేపట్టి బీసీలకు చట్టబద్ధత తేవడానికి కృషి చేస్తామని రాజంపేట ఎంపీ, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ పీవీ మిథున్ రెడ్డి అన్నారు. సోమవారం పుంగునూరు, రాంపల్లి సమీపంలోని బైపాస్ రోడ్‌లో నియోజకవర్గ యాదవ ఆత్మీయ సమావేశం ముడా ఛైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాత రాజ్యసభకు ఇద్దరు యాదవ సోదరులకు అవకాశం కల్పించారన్నారు. అలాగే 4 ఎమ్మెల్యే, 4 ఎమ్మెల్సీ, 8 కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇచ్చిన ఘనత ఒక్క వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో 25 లక్షల పైచిలుకు యాదవ సోదరులు ఉన్నారని, కుల గణన ద్వారా చట్టభద్రత రాజ్యసభలో కల్పించాలనే విషయం సీఎం జగన్ మోహన్ రెడ్డి చెప్పారన్నారు. అందులో భాగంగానే రాజ్యసభకు యాదవ సామాజిక వర్గానికి చెందిన కృష్ణయ్యను పంపడం జరిగిందని తెలిపారు. బీసీ రిజర్వేషన్లలో చట్టభద్రత కల్పించేందుకు కృష్ణయ్య రాజ్యసభలో ఉద్యమం చేయాలని సీఎం సూచించినట్లు చెప్పారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట్ నాగేశ్వరావు మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి రాష్ట్రంలోని ఆదర్శవంతమైనదిగా ఉందన్నారు. యాదవ సామాజిక వర్గానికి మేలు జరిగిందంటే ఒక్క జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో మాత్రమేనని ఘంటాపరంగా చెప్పవచ్చునారు. యాదవులు అన్ని రంగాల అభివృద్ధి చెందాలంటే విద్యాపరంగా కూడా మరింత అభివృద్ధి సాధించాలని చెప్పారు. గతంలో చదువు పరంగా 17వ స్థానంలో ఉన్న మన రాష్ట్రం నేడు రెండో స్థానంలోకి వచ్చిందంటే ఇది రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన విద్యా రంగానికి చేపట్టిన పథకాలే కారణం అన్నారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ వాసు, పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ, ఎమ్మెల్సీ భరత్, పలు జిల్లాల నుంచి యాదవ సంఘం నాయకులు, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ పెద్దిరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ హాలీం భాష, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఇంటి వద్దే సేవలు అందించేలా చూడాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు సేవలు సకాలంలో అందించేలా సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని, ప్రజలకు నేరుగా సేవలు సకాలంలో అందించాలని జగనన్నకు చెబుదాంలో ప్రత్యేక అధికారి వీర పాండ్యన్ అన్నారు. జిల్లాలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలకు సంబంధించి ప్రత్యేక అధికారి క్షేత్ర స్థాయిలో చిత్తూరు జిల్లా గుడిపాల మండలంలో సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా వసంతాపురం రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్, సచివాలయం భవనాలను పరిశీలించారు. అనంతరం ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా అత్యున్నతమైన సేవలు అందించడం జరుగుతుందని అయితే ఈ సేవలతో పాటు రైతులు పొందుతున్న సేవల వివరాలు, రైతుల వివరాలు, పంటల వివరాలకు సంబంధించి, అదే విధంగా రాయితీల వివరాలను అందరికీ తెలిసేలాగా ప్రదర్శించాలని అన్నారు. ఇటీవల యంత్ర సేవ ద్వారా వివిధ రకాల యంత్ర సామాగ్రి ఇవ్వడం జరిగిందని వాటి వివరాలు డిస్ప్లే బోర్డులలో పొందుపరచాలన్నారు. ప్రజలకు కావాల్సిన వ్యాక్సినేషన్ నిరంతరం ప్రజల ఆరోగ్యం కోసం అందుబాటులో ఉండాలనన్నారు. ఆర్డీవో రేణుక, డిఎల్‌డివో రవి కుమార్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు అడ్డంకులు సృష్టిస్తే సహించం

వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బట్టే సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: జీడీనెల్లూరు నియోజకవర్గ అభివద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న డిప్యూటీ సీఎం కళత్తూరు నారాయణస్వామికి అడ్డుపడి, ఇబ్బందులకు గురిచేయాలనే వారి చర్యలను సహించబోమని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బట్టే సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. సోమవారం వెదురుకుప్పంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ డిప్యూటీ సీఎం చరిష్మాతో పదవులు పొంది, రాజకీయంగా ఎదిగి, కోట్ల రూపాయల మేరకు కాంట్రాక్టు పనులు దక్కించుకున్న సొంత పార్టీ నేతలే అడ్డుతగలడం విడ్డూరంగా ఉందన్నారు. పెనుమూరు మండలం గంటివారిపల్లెలో మహాసముద్రం జ్ఞానేంద్రరెడి ప్రభుత్వ సలహాదారు (విదేశీ) పదవి దక్కించుకున్నారని, ఆయన బంధువులైన మహాసముద్రం హేమలతకు ఎంపీపీ పీఠం, ఆమె భర్త సురేశ్ రెడ్డి పార్టీ మండలాధ్యక్షుడుగా పనిచేశారన్నారు. మరో బంధువు మహాసముద్రం దయాసాగర్ రెడ్డి సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులుగా ఉన్నారన్నారు. వీరంతా గుంటపల్లివాసులే అన్నారు. అయితే ఇటీవల ఆ గ్రామంలో జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి హాజరువుతుంటే ఓర్వలేని మహాసముద్రం వర్గీయులు గ్రామంలోకి రాకూడదనే దురుద్దేశంతో ముళ్ల కంచె ఏర్పాటు చేయించడం సిగ్గు చేటన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పదవులు, లబ్ధిపొంది ప్రస్తుతం వివిధ హోదాల్లో ఉండీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను అడ్డుకోవాలని ప్రయత్నం చూస్తుంటే వారిని వైసీపీ కోవర్టులుగా భావించక తప్పదన్నారు. డిప్యూటీ సీఎం చరిష్మాతోనే వైసీపీ పాలనలో మహాసముద్రం వర్గీయులు రాణించారన్న విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. డిప్యూటీ సీఎంకు వ్యతిరేకంగా పావులు కదిపే వాళ్ల పద్ధతి మార్చుకోవాలని లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

మానవత్వంతో సేవలందించాలి



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నిష్పక్షపాతంగా మానవత్వంతో అందరికీ సేవలు అందించాలని, రెడ్ క్రాస్ ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అన్నారు. సోమవారం మధ్యాహ్నం జిల్లాకు కేటాయించిన మొబైల్ బ్లడ్ కలెక్షన్ వ్యాన్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాన్‌లోని ఏర్పాట్లను పరిశీలించారు. బయట ప్రాంతాల్లో రక్త సేకరణ సమయంలో చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఈ వ్యాన్‌లో ఉన్నాయని, మానవుల జీవితం ఎంతో ప్రధానమైందని అటువంటి జీవితం కోల్పోకుండా ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా రెడ్ క్రాస్ సొసైటీ ఇటువంటి వ్యాన్ ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం, అందులోనూ జిల్లాకు కేటాయించడం ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సంఘం అధ్యక్షుడు రమేష్, ఉపాధ్యక్షుడు గోవర్ధన్ బాబి, సెక్రటరీ రఘుపతి, సభ్యులు రెడ్డప్ప పాల్గొన్నారు.

కళాతరంగిణి విద్యార్థుల ప్రతిభ



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: కడప పట్టణంలోని శిల్పారామంలో రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో బైరెడ్డిపల్లి కళాతరంగిణి సంస్థ విద్యార్థులు పాల్గొని ఉత్తమ కళాప్రతిభతో ప్రశంసలందుకున్నారు. శాస్త్రీయ, జానపద, దేశభక్తి నత్యాలు ప్రదర్శించిన విద్యార్థులను శిల్పారామం పరిపాలనాధికారి శివప్రసాద్ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్గనైజర్లు పద్మాకర్ రావు, భద్ర, కళాతరంగిణి సంస్థ వ్యవస్థాపకులు రాజేష్ బాబు, కోఆర్డినేటర్ మస్తాన్ పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-పలమనేరు: మండలంలోని జగమర్ల గ్రామ సచివాలయానికి సంబంధించి నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య కేంద్రం, డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలను సోమవారం ఎమ్మెల్యే వెంకటే గౌడ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సైతం పుంతలు తొక్కుతున్న అభివద్ధి పనులు, సంక్షేమంతో పాటు అభివృద్ధికి పెద్దపీట వైసీపీ ప్రభుత్వం వేస్తుందన్నారు. ఎంపిపి రోజ, సర్పంచుల సంఘం అధ్యక్షులు విశ్వనాథరెడ్డి, రూరల్ మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, సింగిల్ విండో అధ్యక్షులు రాజారెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్



ప్రజాశక్తి-కార్వేటినగరం: అంగవైకల్యం కలిగి వికలాంగులుగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ డాక్టర్ వైఎస్సార్ పెన్షన్ స్కీమ్ వర్తిస్తుందని ఫ్యామిలీ ఫిజీషియన్ నోడల్ అధికారి డాక్టర్ సందీప్ అన్నారు. సోమవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ అంగవైకల్యం కలిగిన వారు దరఖాస్తులు చేసుకున్న వారికి ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేస్తోందన్నారు. ఈ స్కీమ్‌ను అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోని రికార్డులను పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రి ఆవరణాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్, ఎంపీహెచ్ఈవో నాగరాజు, పర్యవేక్షకులు త్యాగరాజు, ఎంపీహెచ్ఎస్ లక్ష్మీపతి, ఎఎన్ఎంలు, పాల్గొన్నారు.

స్మార్ట్ రోడ్డు పనుల పరిశీలన



ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: నగరంలోని గాంధీ కూడలి నుండి షర్మన్ పాఠశాల వరకు ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ రోడ్డు పనులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగర కమిషనర్ డా. జె అరుణ సోమవారం పరిశీలించారు. స్మార్ట్ రోడ్ ఏర్పాటులో భాగంగా రహదారి విస్తరణ, డివైడర్లు ఎక్కడ ఏర్పాటు చేయాలి వంటి ఇతర సాంకేతిక అంశాలను ఇంజినీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో కలిసి వారు పరిశీలించారు. స్మార్ట్ రోడ్ ఏర్పాటుతో అందుబాటులోకి వచ్చే సౌకర్యాలను కమిషనర్ ఎమ్మెల్యేకి వివరించారు. అంతకు ముందు కమిషనర్, ఎమ్మెల్యేలు నగరంలోని పాత బస్టాండ్ ప్రాంతాన్ని పరిశీలించారు. ట్రాఫిక్ డీఎస్పీ విష్ణు రఘువీర్, ఎంఈ వెంకట ప్రసాద్, ఏసీపీ రామకృష్ణుడు, డీఈ రమణ, నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

సంఘమిత్రల సమస్యలపై వినతి



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: సంఘమిత్రల సమస్యలపై సోమవారం తోటకణంలోని పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ స్వగృహానికి సంఘమిత్రలు చేరుకొని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘమిత్రల యూనియన్ లీడర్ కవిత ఎమ్మెల్యేతో మాట్లాడారు. మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేసి, సంఘమిత్రలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అలాగే గ్రూప్ ఇన్సూరెన్స్‌కు రూ.10 లక్షలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న సంఘమిత్రల జీతాలు మంజూరు చేయాలని, నెలకు జీతం రూ.26 వేలు మంజూరు చేయాలని తదితర డిమాండ్లని ఎమ్మెల్యే అయిన మీ ద్వారా మా సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలియపరచి, మా సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సంఘమిత్ర యూనియన్ జిల్లా కార్యదర్శి పి నాగరాజ్, బైరెడ్డిపల్లి మండల సంఘమిత్ర యూనియన్ ప్రెసిడెంట్ తిరుమల కవిత, కార్యదర్శి వియం భువనేశ్వరి, ట్రెజరర్ ఎల్ లక్ష్మన్న, శ్రీనివాసులు, వి.కోట మండల అధ్యక్షురాలు లీలావతి, ఉపాధ్యక్షులు రాము, కోశాధికారి మన్మోహన్ సింగ్, బైరెడ్డిపల్లి, వి.కోట సంఘమిత్రలు పాల్గొన్నారు.

ఎస్టీ సాధన నేటికీ నెరవేరలేదు



ప్రజాశక్తి-గుడుపల్లి: రాష్ట్రంలో వాల్మీకులు వెనుకబడి ఉన్నారని, వారి చిరకాల కోరికైన ఎస్టీ సాధన నేటికీ నెరవేరలేదని రాష్ట్ర వాల్మీకి సాధికార సమితి కన్వీనర్ పులా నాగరాజు ఆవేదన చెందారు. సోమవారం మండల పరిధిలోని రాళ్ల గంగమ్మ ఆలయంలో జిల్లా వాల్మీకి కార్యదర్శి బెటప్ప నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాల్మీకి ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా పులా నాగరాజు పాల్గొని ప్రసంగించారు. ఎస్టీ సాధన చంద్రబాబునాయుడుతోనే సాధ్యం అంటూ అభిప్రాయ పడ్డారు. నాగరాజు ఆధ్వర్యంలో గుడుపల్లి మండల వాల్మీకి సాధికార సమితి గౌరవ అధ్యక్షుడుగా మునిరత్నం నాయుడు, ప్రధాన కార్యదర్శిగా పురుషోత్తం నాయుడును గుడుపల్లి మండలం నుంచి విచ్చేసిన వాల్మీకి కుటుంబసభ్యులు, అదేవిధంగా రామకుప్పం, శాంతిపురం, కుప్పం మండలంలోని ముఖ్యనాయకులు, అధ్యక్షులు, కార్యదర్శుల సమక్షంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. రాష్ట్ర వాల్మీకి సాధికార కమిటీ సభ్యులు బిసానత్తం గోపి, సింగిరి శ్రీనివాసులు, తెదేపా సీనియర్ నాయకులు జైరామప్ప, గోవిందస్వామి, టిఎం మంజు పాల్గొన్నారు.

అర్జీలు అప్‌డేట్ చేయాలి

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: జగనన్నకు చెబుదాం అర్జీలను 24 నుంచి 48 గంటలలో అప్‌డేట్ చేసి పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశంలో డిఆర్‌ఒ యన్.రాజశేఖర్, జడ్పి సిఇవో ప్రభాకర్ రెడ్డితో కలసి జగనన్నకు చెబుదాం, ఎపి సేవ, మీ సేవ, జగనన్న చేయూత, అమ్మఒడి, అసైన్డ్ మెంట్ ల్యాండ్, రేషన్ పంపిణీ, ఆజాదీకా అమృత్ మహోత్సవం అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఆర్డీఓలు, తహశీల్దార్లు, ఎంపిడివో లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లాలో జగనన్నకు చెబుదాంలో 1233 అర్జీలు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, 33 అర్జీలు రీఓపెన్ అయ్యాయని తెలిపారు. జగనన్నకు చెబుదాం లో వచ్చిన అర్జీలను తగ్గించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలను 24 గంటల లోపల ఓపెన్ చేసి అప్ డేట్ చేయాలని ఆదేశించారు.

చిరస్మరణీయుడు రామకృష్ణారెడ్డి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మాజీ పార్లమెంటు సభ్యులు స్వర్గీయ రామకృష్ణారెడ్డి భావితరాల రాజకీయ నాయకులకు ఆదర్శమని మాజీ మంత్రి ఎన్.అమర్‌నాథ్ రెడ్డి అన్నారు. సోమవారం రామకృష్ణారెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా అమరనాథరెడ్డి కుటుంబ సభ్యులు ఆయన సమాధి వద్ద నివాళులర్పించారు. ఘనంగా

పలమనేరు: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు చిత్తూరు మాజీ ఎంపీ ఎన్ రామకృష్ణారెడ్డి 13వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా వర్ధంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బ్రహ్మయ్య, ఆర్బిసి కుట్టి, నాగరాజు, ఖాజా, శ్రీధర్, మాబాషా, అమర్‌నాథ్ రెడ్డి పాల్గొన్నారు.

స్పెషల్ బ్రాంచ్ శ్రీనివాసులుకు పరామర్శ

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న శ్రీనివాసులు కుమార్తె తోట చరిత గత ఆదివారం బెంగుళూరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె మృతదేహాన్ని సోమవారం గంగవరంలోని ద్వారకమయీ వీధిలో వారి స్వగృహం వద్ద తీసుకువచ్చి, తర్వాత వారి స్వగ్రామమైన గుడిపాల మండలం కొత్తూరు గ్రామానికి తరలించి, మంగళవారం కొత్తూరు గ్రామంలో అంత్రక్రియలు నిర్వహించనున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీస్ శాఖకు చెందిన హెడ్ కానిస్టేబుల్ (ఎస్‌బి) శ్రీనివాసులు కుమార్తె కుమారి చరిత మరణవార్త తెలుసుకొనివెళ్లి ఆమె పార్థీవదేహానికి తన అనుచరులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన వెంట వి కోట ఎం పి పి యువరాజ్, ఏరియా ఆసుపత్రి అభివద్ధి కమిటీ చైర్మన్ చెంగా రెడ్డి, గంగవరం సర్పంచుల సంఘం అధ్యక్షులు గిరిరాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టెర్రకోట కళాకారులకు ఆహ్వానం



ప్రజాశక్తి-పలమనేరు: ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన టెరకోట కళాకారులకు అరుదైన గౌరవం గుర్తింపు లభించింది. ఢిల్లీలోని ఎర్రకోట పై ఈనెల 15న జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలంటూ పలమనేరు టెర్రకోట కళాకారులు కుమ్మర ఎల్లప్పు, మురళమ్మ దంపతులకు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి సోమవారం ఆహ్వానం అందినట్లు వారు తెలిపారు. వీరి నైపుణ్యాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వము ఇది వరకే రాష్ట్ర ప్రభుత్వ అవార్డు, అందించి గౌరవించింది. పలమనేరు పట్టణంలో జీవనం సాగిస్తున్న దంపతులకు ఈ అరుదైన గౌరవం పొందటం, ప్రధాని, ప్రముఖుల ప్రసంగాన్ని దగ్గరుండి వీక్షించడం. పూర్వ జన్మ పుణ్యం అని కొనియాడుతున్నారు. అదేవిధంగా వీరి ఆహ్వానం పట్ల చిత్తూరు జిల్లా కుమ్మరులు హర్షం వ్యక్తం చేశారు.

ఎన్నికపై హర్షం

ప్రజాశక్తి-యాదమరి: అన్ని ఉద్యోగాల సంఘాలతో ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్‌లో పిఆర్‌టియు రాష్ట్ర ప్రెసిడెంట్ ఎయం గిరి ప్రసాద్‌కు సముచిత స్థానం కల్పించి ఎపిజిఇఎఫ్ కో ఛైర్మన్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై యాదమరి పిఆర్‌టియు శాఖ హర్షం వ్యక్తం చేసింది. మన జిల్లా వాసి, ఉపాధ్యాయ పక్షపాతిగా ఉన్న గిరిప్రసాద్‌కు ఈ పదవి రావడం జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ ఎంతో ఆనందంగా ఉన్నారని పిఆర్‌టియు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకాచారి అన్నారు. జిల్లా కార్యదర్శులు హిమబిందు, షహనజ్ పాల్గొన్నారు.

అందరి ఆప్యాయతతో కట్టిన కోట 'వైసీపీ': మంత్రి



ప్రజాశక్తి-నగరి: అందరి ఆప్యాయతతో కట్టిన కోట 'వైసీపీ' అని మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. సోమవారం స్థానిక ఏజేఎస్ కల్యాణ మండపంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయిలో సచివాలయ కన్వీనర్లు, ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పక్ష పార్టీలు, ఎల్లోమీడియా వైసీపీపై ప్రతి రోజూ నిందలు వేస్తూ.. విషం చిమ్ముతోందన్నారు. కోవిడ్ వచ్చిన సమయంలో ప్రజలను పట్టించుకోని నాయకులందరూ ఎన్నికలు రావడంతో ప్రజాసేవకే తాము పుట్టామంటూ ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. సింగిల్‌గా జగనన్నను ఎదుర్కొనే సమర్థత లేక చంద్రబాబు జనసేనతో పొత్తుకట్టాడన్నారు. గత ఎన్నికల్లో చంద్రబాబును ప్రజలు హైదరాబాద్‌కు తరిమేశారని ఈ ఎన్నికల్లో అక్కడి నుంచి కూడా తరిమేయడం ఖాయమన్నారు. ఆ రెండు పార్టీలకు డిపాజిట్లు కూడా రాదన్నారు. 14 యేళ్ల పాలనలో ప్రజలకు ఈ మేలు చేసామని చెప్పుకోలేని స్థితిలో నేడు టీడీపీ ఉందన్నారు. అందుకే వారి సమయాన్నంతా జగనన్నపైన, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపైనా విషం చిమ్మడానికే వినియోగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మధుసూధన్ రెడ్డి, మంత్రి సోదరులు రామ్‌ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్‌లు పీజీ నీలమేఘం, హరి, మున్సిపల్, మండల సచివాలయ కన్వీనర్లు దయానిధి, హరి, భాస్కర్ యాదవ్, ఏకాంబరం, రాజగోపాల్, బాబురెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష



ప్రజాశక్తి-సోమల: మండలంలోని అన్ని పంచాయతీలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడానికి సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం లోని సమావేశ మందిరంలో ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఈశ్వరయ్య మాట్లాడుతూ మండలానికి రూ.1.50 కోట్ల నిధులు మంజూరయ్యాయని ఏ ఏ పంచాయతీలలో మురుగునీటి కాలువల నిర్మాణం, సిమెంటు రోడ్ల నిర్మాణం చేయాల్సి వస్తుందో ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆయా పంచాయతీలకు నిధుల కేటాయింపు అయిన వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పలుచోట్ల సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం అవసరమని ప్రజలు చెప్పడం జరిగిందని వారి సూచనల మేరకు ఆయా పంచాయతీలలోని హబిడేషన్లో అవసరమైన చోట సిమెంటు రోడ్ల నిర్మాణం, మురుగునీటి కాలువలు నిర్మించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసి అందజేశారు. ముఖ్యంగా సోమల, పెద్దపురపల్లి, కందూరు పంచాయతీలలో పూర్తిస్థాయిలో రోడ్ల నిర్మాణం, మురుగునీటి కాలువల నిర్మాణం చేపట్టేందుకు నిధుల కేటాయింపు చేసే విధంగా చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్‌లు అమాస మోహన్, నాగేశ్వరావు, ఎంపీడీవో నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కత్తెరపల్లి సర్పంచ్‌గా నవీన


ప్రజాశక్తి-కార్వేటినగరం: కత్తెరపల్లి సర్పంచ్‌గా చంద్రగిరి నవీన ఏకగ్రీవమైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి గిరీష్ కుమార్ తెలిపారు. సోమవారం ఎన్నికల అధికారి మాటాడుతూ కత్తెరపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన చంద్రగిరి చిరంజీవిరెడ్డి గత కొన్నాళ్ల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మతి చెందడంతో ఇన్‌ఛార్జ్ సర్పంచ్‌గా ఉప సర్పంచ్ కుప్పయ్య ఉండేవారన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఉప ఎన్నికలు నిర్వహించడానికి షెడ్యూల్ 8 నుంచి 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11 నుంచి 12 తేదీ వరకు తిరస్కరణ, 14వ తేదీ ఉప సంహరణ తేదీలను ఖరారు చేయడంతో సర్పంచ్ అభ్యర్థులుగా కొందరు నామినేషన్ పత్రాలను ఉపసంహరించుకోవడంతో సర్పంచ్‌గా మతి చెందిన చిరంజీవిరెడ్డి భార్య చంద్రగిరి నవీన ఏకగ్రీవం అయ్యిందన్నారు. అలాగే 4వ వార్డుకు రేఖయాదవ్ ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి గిరీష్ కుమార్ పేర్కొన్నారు. వైసీపీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన చంద్రగిరి నవీన ఏకగ్రీవం కావడంతో వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్‌రాజు, వైస్ ఎంపీపీ కార్తీక్‌రెడ్డి, విశ్రాంత తుడా ప్లానింగ్ అధికారి కే.కష్ణారెడ్డి, కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్‌రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ మండల కేంద్రంలో వైసీపీ శ్రేణులు బాణసంచాలు పేల్చి సంబరాలు చేసుకుని, మిఠాయిలు తినిపించుకున్నారు. అలాగే ఏకగ్రీవమైన సర్పంచ్ నవీన ను నాయకులు, కత్తెరపల్లి గ్రామస్తులు శాలువాలు కప్పి సన్మానించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పురంధర్, మాజీ సర్పంచ్ మురగయ్య, డీసీసీ బ్యాంక్ జిల్లా డైరెక్టర్ బాలసుబ్రమణ్య రెడ్డి, పద్మనాభరెడ్డి, ధనశేఖర్‌వర్మ పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: మండల పరిధిలోని నెల్లేపల్లె పంచాయతీ సర్పంచ్ గా కె.గంగయ్య యాదవ్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ఎన్నికల అధికారిణి శ్రీదేవి, ఎన్నికల రిటర్నింగ్ స్టేజ్ వన్ అధికారి శరవణరెడ్డి చేతుల మీదుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డిక్లరేషన్‌ను సోమవారం గంగయ్య యాదవ్ అందుకున్నారు. అదేవిధంగా మండలంలోని గంగాధర నెల్లూరు పంచాయతీ 9వ వార్డుకు విజయ, కొండేపల్లె పంచాయతీ 2వ వార్డుకు శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వరత్తూరు పంచాయతీ 2వ వార్డు పదవికి గాను పోటీ నెలకొనగా, వారిలో టీడీపీ మద్దతుతో ముద్దుకృష్ణ, వైసీపీ మద్దతుతో నాగరాజు పోటీలో ఉన్నారు.

అక్రమ మద్యం కలిగిన వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: అక్రమంగా మద్యం కలిగి ఉన్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు చిత్తూరు రూరల్ స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిఐ చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం మండలంలోని బలిజిపల్లి గ్రామం వద్ద వాహనాలు తనిఖీ చేపడుతుండగా పెద్దపంజాణి మండలం మద్దలకుంట కొట్టాలం గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం తన ద్విచక్ర వాహనంలో కర్ణాటక మద్యం కలిగి ఉండటంతో విచారించగా నంగిలిలో తక్కువ ధర కొని బలిజపల్లి పరిసర గ్రామాల్లో అధిక ధరకు మద్యం విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం అతని వద్దగల 96 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం రవాణా కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు సిఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై మోహన్ బాబు, హెడ్ కానిస్టేబుల్ కష్ణయ్య, సుబ్రహ్మణ్యం గౌడ్, కానిస్టేబుల్ కిరణ్, వెంకటేష్ రెడ్డి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

చాక్లెట్ ప్యాకెట్‌ల అందజేత



ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల పరిధిలోని కడతట్లపల్లి గ్రామ వాస్తవ్యులు కడపనత్తం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాజీ ఛైర్మన్ దాత వెంకటరమణ శెట్టి నేడు జరగబోయే స్వాతంత్ర్య దినోత్సవానికి 14 కడపనత్తం పరిధిలోని 12 పాఠశాలల్లో ని విద్యార్థులకు అందచేసే విధంగా చాక్లెట్ల ప్యాకెట్ లను ఉపాధ్యాయు లకు సోమవారం అందించారు. కడపనత్తం పాఠశాల సిఆర్‌సి ప్రధానోపాధ్యాయులు నందగోపాల్ రెడ్డి, సిఆర్‌సి జాయింట్ సెక్రటరీ శశి కుమార్, రామచంద్ర, ఉపాధ్యాయులు చాక్లెట్ ప్యాకెట్‌లు అందించిన దాత వెంకటరమణ శెట్టికి కృతజ్ఞతలు తెలిపారు.

మండలంలో భారీ వర్షం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: సోమవారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. కొన్ని గ్రామ పంచాయతీలలో విద్యుత్ సరఫరా అంతరాయం కలిగింది. రైతన్నల పంటలు ఎండు ముఖం పడుతున్నాయి. మండలంలో వర్షం పడటంతో రైతులు ఆనందపడ్డారు.

పాఠశాల సందర్శన

ప్రజాశక్తి-పలమనేరు: మండల విద్యాశాఖ అధికారి పి.లీలా రాణి రూరల్ మండలంలోని జగమర్ల, జగమర్ల ఎస్‌టి కాలనీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డు, అకాడమిక్ స్టాండర్డ్ ను పరిశీలించారు. అదేవిధంగా జగమర్ల పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి వంట వాళ్లకు మెనూ ప్రకారం యధావిధిగా రుచి కరంగా వండాలని తగు సూచనలు, సలహాలు అందజేశారు.

పని అవ్వాలంటే నెలలు గడవాలి



ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు మండల పరిధిలోని రెవెన్యూ కార్యాలయంలో విఆర్వో నుండి ఎమ్మార్వో వరకు అలసత్వంతో సామాన్య ప్రజలు ఏదైనా ఒక పని పూర్తి చేసుకుని రావాలంటే నెలలు గడుస్తాయని గంటా ఊరుకు చెందిన వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. సోమవారం వెంకటేష్ మీడియాతో మాట్లాడారు. నేను 1993లో 635/2 సర్వే నెంబర్‌లో ఇల్లు కట్టుకొని జీవి స్తున్నా. నా ఇంటిపై లోను పెట్టుకోదలచి వాల్యుయేషన్ కొరకు రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో దరఖాస్తు చేసుకోగా వారు రెవెన్యూ కార్యాలయంలో ఓ పత్రం తీసుకురమ్మన్నారు. జులై నుండి ఆగస్టు వరకు కాళ్లకు చెప్పులు అరిగేలా తిరు గుతున్నా నేడు, రేపు అని తిప్పిస్తూ కనీసం పట్టించు కోలేదని, అప్పటికీ వారు కోరిన నగదును ముట్ట చెప్పానని అయినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం జరగకపోతే జిల్లా అధికారులను ఆశ్రయిస్తా మన్నారు.

సబ్సిడీపై చాఫ్ కట్టర్ల పంపిణీ

ప్రజాశక్తి-పాలసముద్రం: మండలంలోని 10 మంది పాడి రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై గడ్డి కత్తిరింపు యంత్రాలను పంపిణీ చేసినట్లు ఏడీ మురళీ మోహన్ తెలిపారు. సోమవారం మండలంలోని పాలసముద్రం పశువైద్యశాల ఆవరణలో ఎంపీపీ శ్యామల శివప్రకాష్ రాజు, జడ్పీటీసీ అన్బలగన్ ఆధ్వర్యంలో పాడి రైతులకు ఈ యంత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి టి.యశస్వి, సర్పంచ్‌లు అయ్యప్ప, జీ.మహేష్, మండల కన్వీనర్ తులసి, నాయకులు సుందర రాజు పాల్గొన్నారు.

సోమల: మండల కేంద్రమైన సోమలలోని ప్రాంతీయ పశువైద్యశాల వారి ఆధ్వర్యంలో మండలంలోని పలువురు రైతులకు రాయితీపై 37 గడ్డి కత్తిరించు యంత్రాలను ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు శ్రీనివాసులు నాయుడు చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం

ప్రజాశక్తి-కార్వేటినగరం: స్వాతంత్ర్య సాధనకు సమర యోధులు చేసిన త్యాగాలను స్మరించుకుందామని ఎంపీపీ లతబాలాజీ అన్నారు. సోమవారం ఆజాదీకా అమత్ మహోత్సవాల్లో భాగంగా మండలంలోని కేఎం పురం, కౌటార్వేడు గ్రామ పంచాయతీలలో నా భూమి-నా దేశం కార్యక్రమాన్ని ఏపీవో జాహ్నవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సరస్వతి, శీలారాణి, ఎంపీటీసీ విమల, ఎంపీడీవో మోహన మురళీ, మండల కోఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి వాణి, నాయకులు వెంకటేష్, విజయులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: సైనికులను సత్కరించడం మన బాధ్యత అని రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్ కుమార్ రాజా అన్నారు. సోమవారం బంగారుపాళ్యం గ్రామ పంచాయతీలో ఆజాదీకా అమృత్ మహోత్సవాల సందర్భంగా నా దేశం-నా మట్టి తల్లికి నమస్కారం కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కష్ణమూర్తి, ఉప సర్పంచ్ కామరాజు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పాలసముద్రం: దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని ఎంపీపీ శ్యామల శివ ప్రకాష్ రాజు, జడ్పిటిసి అన్బలగం, వైస్ ఎంపీపీ శేఖర్ యాదవ్ తెలిపారు. సోమవారం సింహరాశిపురం, శ్రీ కావేరి రాజు పురం గ్రామ పరిధిలో సర్పంచ్ భాస్కర్ రెడ్డి, గాలి మహేష్ బాబు, ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్, ఏపీఓ మార్గారెట్ సమక్షంలో నా భూమి-నా దేశం కార్యక్రమం నిర్వహించారు. ఉపాధి హామీ, జేఈ అనూష, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఘనంగా 'నా భూమి-నా దేశం'



పుత్తూరు



బుచ్చినాయుడుకండ్రిగ

ప్రజాశక్తి-ఏర్పేడు: ఆజాది కా అమత్ మహోత్సవంలో భాగంగా నాభూమి -నాదేశం.. నేల తల్లికి .. వీరులకు వందనం కార్యక్రమాలను గుండ్ల కండ్రిగ, రావిల్లవారి కండ్రిగ, గుడిమల్లం, చెన్నంపల్లి, కుక్కల గుంట, వికతమాల, మర్రిమంద, పాపానాయుడుపేట, మోదుగులపాలెం, కోబాక, ఇసుక తాగేలి, మాదవమాల, మన్నసముద్రం, ఏర్పేడు, రాజులపాలెం పంచాయతీలలో ఘనంగా నిర్వహించారు. డ్వామా సంస్థ పి.డి సి.వి శ్రీనివాస్ ప్రసాద్, మండల వైసీపీ ఇన్‌ఛార్జి గున్నేరి కిషోర్‌రెడ్డి, ఎంపీడీవో గిడ్డయ్య, ఏపీవో దేవరీ, సెక్రెటరీలు, సర్పంచులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, సిబ్బంది సోమవారం ఆజాదీకా అమత్ మహోత్సవంలో భాగంగా పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: ప్రతిఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని వైసీపీ సీనియర్ నాయకుడు జొన్నల గోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 'నా భూమి-నా దేశం' కార్యక్రమాన్ని చేపట్టారు.

నకిలీ పట్టాలు రద్దు చేయండి



ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : గుంటకిందపల్లి సర్వే నెం.8/1, 8/2లో సుమారు ఆరెకరాల భూమిపై ఎస్సీల పేరిట పొందిన నకిలీ పట్టాలను రద్దు చేయాలని శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావు శ్రీకాళహస్తి తహశీల్దార్ ను ఆదేశించారు. తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాల ద్వారా ఎస్సీ భూములు ఆక్రమించి నకిలీ పట్టాలు పొందారని బాధితులు పరందామయ్య, సునందలు వెంకటేష్ ఆచారిపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విచారించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఆర్డీవోకు ఆదేశాలు జారీ చేశారు. ఆర్డీవో రామారావు సోమవారం అదే విషయాన్ని ప్రస్తావిస్తూ విచారించి పట్టాలు రద్దు చేయాలని తహశీ ల్దార్ ఆదేశించారు. జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకుడు పులి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు ధ్రువపత్రాల పంపిణీ



ప్రజాశక్తి-దొరవారిసత్రం: మండల పరిధిలోని తల్లంపాడు సచివాలయంలో సోమవారం తహశీల్దారు గోపిరెడ్డి గిరిజనుల భూములకు సంబంధించి ఐదుగురికి 1బి అడంగల్ వంటి ధ్రువీకరణ పత్రాలను అందించారు. తల్లంపాడు వీఆర్‌వో వెంకటరత్నం, బీఎల్‌వో పాల్గొన్నారు.

కేశవులుకు ఘన నివాళి




ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరులోని సీపీఎం పార్టీ కార్యాలయంలో సోమవారం కేశవులు రెండో వర్ధంతి సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి జోగి శివకుమార్ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి సీనియర్ నాయకులు వెంకటరామి రెడ్డి, శంకరయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బి.వి రమణయ్య, సురేష్, అడపాల ప్రసాద్, పామంజి మణి, శివయ్య, నరసింహులు, గోపీనాథ్, శేఖరాచారి, బి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.


స్పందనకు 238 అర్జీలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఉదయం ప్రతి సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే స్పందనలో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్‌వొ ఎన్.రాజశేఖర్‌తో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 238 అర్జీలు రాగా, ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు... రెవెన్యూ శాఖకు సంబంధించి 145, జిల్లా ఎండోమెంట్ 1, పోలీసు శాఖ 1, జిల్లా హౌసింగ్ శాఖ 11, మండల్ లెవెల్ కోఆర్డినేటర్ కమిటీ 35, వ్యవసాయ శాఖ 2, ఎంపిడివొ 2, డిఐఇవొ 1, డిఎస్‌వొ 2, డిఎస్‌ఎల్‌వొ 3, ఐ అండ్ పిఆర్ 1, ఇఎస్ఐ డిస్పెన్సరి 1, డిఇవొ 4, ఏపీఎస్పీడీసీఎల్ 1, హౌసింగ్ 11, సిరికల్చరల్ 2, డిఎల్‌డివొ 1, ఎస్‌డిసిహెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ 1, నేషనల్ హైవే 4, పెన్షన్, రేషన్ కార్డులు, ఇతరులు 15, అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు, జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్‌వొకు తమ వినతులను అందజేశారు.

ఉప ఎన్నికల్లో పలువురు ఏకగ్రీవం



బుచ్చినాయుడుకండ్రిగ



సత్యవేడు

ప్రజాశక్తి -సత్యవేడు: సత్యవేడు మండలంలో పంచాయతీ వార్డు సభ్యుల ఉపఎన్నికలకు సంబంధించి సోమవారం నామినేషన్ల ఉపసంహరణ ముగియడంతో మూడు పంచాయతీలలో ముగ్గురు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దాసుకుప్పం పంచాయతీ మూడో వార్డుకు నాగరాజు సతీమణి రమణమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇరుగుళం పంచాయతీ రెండోవార్డుకు(జనరల్ కేటగిరి) సంబంధించి ఒకే నామినేషన్ దాఖలు కావడంతో బాలచంద్రారెడ్డి సతీమణి వసంత, మల్లవారిపాలెం ఆరో వార్డుకు సంబంధించి అమూల్ రాజ్ సతీమణి వెట్టి గిరిజ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఏకగ్రీవంగా ఎన్నికైన ముగ్గురు వార్డు సభ్యులకు ఎన్నికల అధికారి మణిబాబు ధ్రువీకరణ పత్రాలను అందించారు.

బుచ్చినాయుడుకండ్రిగ: నెలవాయి 7వ వార్డుకు కేశవులు, వి.ఎస్.పురం 3వ వార్డుకు వెంకటమ్మ, నెరినికండ్రిగ 6వ వార్డుకు గంగమ్మ, కాటూరు 6వ వార్డుకు మునెయ్యల నామినేషన్లు మిగలడంతో నాలుగు వార్డుల సభ్యులు ఏకగ్రీవం అయ్యాయని రిటర్నింగ్ అధికారి బాబు తెలిపారు. కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ ఆరని విద్యానాథరెడ్డి, ఏవో త్రివిక్రమ రావు తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ బోర్డు ఛైర్మన్ నియామకంలో బీసీలకు అన్యాయం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: టీటీడీ బోర్డు ఛైర్మన్ నియామకంలో బీసీలకు అన్యాయం జరిగిందని చిత్తూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మంపై నమ్మకం ఉన్నవాళ్లే టీటీడీ బోర్డు ఛైర్మన్ పదవికి న్యాయం చేయగలరన్నారు. టీటీడీ ఛైర్మన్ పదవికి హిందూ ధర్మంపై నమ్మకమున్న వారిని, అనుసరించే వాళ్లని నియమించకుండా తన బంధువులను కట్టబెట్టడం అత్యంత దారుణమన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఛైర్మన్ అన్నది రాజకీయ పునరావాస పదవి కారాదని.. హిందూ ధర్మంపై నమ్మకమున్నవాళ్లే ఈ పదవికి న్యాయం చేయగలరని తెలిపారు. గత నెల క్రితం చిరుత ఓ చిన్నారిపై దాడి చేసినా భక్తుల భద్రతపై దష్టి పెట్టకపోవడంతో నేడు చిన్నారి లక్షిత ప్రాణం విడిచిందని .. ఇది పూర్తిగా టిటిడి బోర్డు నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని వాపోయారు. లక్షిత కుటుంబ సభ్యులకు రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ



యాదవ్, రాష్ట్ర యాదవ అధికార కమిటీ కన్వీనర్ నాగేశ్వర్ యాదవ్ , చిత్తూరు యాదవ సాధికార కమిటీ కన్వీనర్ శ్రీధర్, చిత్తూరు పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాపాక్షి వెంకటేష్, జీడి నెల్లూరు, పూతలపట్టు,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రవి యాదవ్,ధరణి ప్రకాష్ బీసీ నాయకులు కష్ణమూర్తి, శరవణ బాబు, పట్నం గోపి, శీను, వెంకటేశ్, నవీన్ మధు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని సనత్ నగర్, సంయుక్త నగర్‌లో సోమవారంమ సీసీరోడ్డు, డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళి కలిసి భూమిపూజ చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, నాయకులు బత్తిని విజయకుమార్, కోడూరు మీరారెడ్డి, బొమ్మిడి శ్రీనివాసులు, మనుబోలు సతీష్‌రెడ్డి, మురళీ, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.



వెబ్‌లాండ్‌లో రెడ్‌మార్క్‌ను తొలగించాలి



ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామకంఠం భూమిలో వెబ్‌లాండ్‌లో రెడ్‌మార్క్‌ను తొలగించాలని బుచ్చినాయుడుకండ్రిగ తహశీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం సత్యవేడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి జనార్దన్ మాట్లాడుతూ నెలవాయి గ్రామంలో సుమారు 100 సంవత్సరాలుగా పక్కా ఇల్లు కట్టుకొని నివాసం ఉన్నా రెవెన్యూ అధికారులు వెబ్లాండ్‌లో రెడ్‌మార్కు ఉన్నందున క్రయ విక్రయాలకు అర్హత లేక నష్టపోతున్నారని విమర్శించారు. తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి వెబ్లాండ్ లో రెడ్ మార్కు తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దారు భార్గవికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ధనంజయులు, వెంకటేశలు, కేశవులు, మల్లికార్జున, రామయ్య, చలమయ్య సుధాకర్, వెంకట్రామయ్య, ఆనందయ్య, నాగేశ్వర్, రవి, రాజు, రమణమ్మ, వెంకటమ్మ, చిట్టెమ్మ, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై వార్డుల్లో సర్వే



ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని సమస్యలపై సోమవారం ఉదయం గూడూరు సి.పి.ఎం పార్టీ ఆధ్వర్యంలో అశోక్ నగర్, హరిజనవాడ, అరుంధతివాడ, జనార్ధన్ రెడ్డి కాలనీ, అంబేద్కర్ నగర్, వివేకానంద రోడ్డు పరిసర ప్రాంతాల్లో సర్వే చేపట్టారు. ముఖ్యంగా మంచినీరు రెండు నెలల నుండి పలు ప్రాంతాల్లో సక్రమంగా రావడం లేదని, వచ్చినా కలుషితమై నీళ్లు వస్తున్నాయని, ఆ నీళ్లు తాగి ఆసుపత్రి పాలవుతున్నామని వాపోయారు. గ్యాస్ పేరుతో తవ్విన గుంతలు అలాగే వదిలేయడంతో రాత్రి వేళల్లో పిల్లలు, వద్ధులు, ద్విచక్ర వాహనాలు, ఆ గుంటలో పడి గాయాలపాలై ఆసుపత్రుల పాలవుతున్నారని నాయకులు దష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో సి.పి.యం నాయకులు జోగి శివకుమార్, టి.వెంకటరామిరెడ్డి, బి.వి.రమణయ్య, యస్.సురేష్, మణి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటో వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఆటోవర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తంజావూర్ మురళి పేర్కొన్నారు. పట్టణంలోని కామాక్షి దేవి ఆటో స్టాండ్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ఆటో స్టాండ్‌ను పుత్తూరు ఎస్సై వెంకట మోహన్ ప్రారంభించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీ మాట్లాడుతూ ఆటో వర్కర్లకు రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని.. వారికి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండు చేశారు. ఆటో వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శులు పురుషోత్తం, విజయ్, వెంకటేశులు, ప్రవీణ్ కుమార్, సుబ్రహ్మణ్య, సుధాకర్, రమేష్, పాల్గొన్నారు.

శ్రీవారిని దర్శించుకున్న సుప్రీం కోర్టు జడ్జి



ప్రజాశక్తి- తిరుమల: సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భుయాన్ సోమవారం ఉదయం కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, ఈవో ఏవి ధర్మారెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. శ్రీవారి దర్శన అనంతరం రంగనాయక మండపంలో వేదపండితులు ఆశీర్వచనం పలుకగా ఛైర్మన్ కరుణాకర రెడ్డి శాలువతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు, పంచగవ్య ఉత్పత్తులు, స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

గల్లా రామచంద్రనాయుడుకు జీవితకాల సాఫల్య పురస్కారం

ప్రజాశక్తి- రేణిగుంట: అమర రాజా గ్రూప్ వ్యవస్థాపక ఛైర్మన్ డాక్టర్ రామచంద్ర నాయుడు గల్లాను ప్రతిష్టాత్మకమైన జీవిత సాఫల్య పురస్కారం (లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు)తో సత్కరించారు. తయారీ రంగానికి ఆయన చేసిన విశేషమైన సేవలను దష్టిలో ఉంచుకుని ఈగుర్తింపు అందజేశారు. ఈనెల 11న బెంగుళూరులోని సత్యసాయి విశ్వవిద్యాలయం ముద్దనహళ్లి వద్ద జరిగిన ఇండియా స్టార్టప్ ఫెస్టివల్ 2023లో ఈ అవార్డును ప్రదానం చేశారు. డాక్టర్ గల్లా విశేషమైన కషి తయారీ పరిశ్రమను ఉన్నత స్థాయికి చేర్చడమే కాకుండా దేశ వద్ధికి గణనీయంగా దోహదపడింది. 85 సంవత్సరాల వయసున్న డాక్టర్ గల్లా రామచంద్ర నాయుడు సాంకేతిక నిపుణునిగా, వ్యవస్థాపకునిగా, దాతగా ప్రసిద్ధి చెందిన మహోన్నత వ్యక్తి. సామాజిక అవరోధాలను అధిగమించిన ఆయన, పరివర్తనాత్మక మార్పును తీసుకురావడానికి అవిశ్రాంతంగా కషి చేశారు. దాదాపు మూడు దశాబ్దాలుగా డాక్టర్ గల్లా ధడ సంకల్పం అమర రాజా గ్రూప్‌ను అంతర్జాతీయ సంస్థగా మార్చింది. తయారీ రంగంలో డాక్టర్ గల్లా అసాధారణమైన, విశిష్టమైన కషికి నిదర్శనంగా ఈ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు నిలుస్తుంది. వ్యవసాయ కమ్యూనిటీకి తగిన అవకాశాలను అందించడానికి, అమర రాజా గ్రూప్ కంపెనీలలో ఒకటైన గల్లా ఫుడ్స్, నేరుగా ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి, మార్కెట్ ధర కంటే ఎక్కువ ఇవ్వడానికి 3000 మంది రైతులతో కలిసి పని చేస్తుంది. మరో గ్రూప్ కంపెనీ – అమర రాజా ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ తయారీ విభాగంలో గ్రామీణ మహిళలకు పెద్దమొత్తంలో ఉపాధి అందిస్తోంది. మదుపరులు, కార్పొరేట్ నాయకులు, వ్యాపార సలహాదారులు, ఇంక్యుబేటర్లు, యాక్సిలరేటర్లు, వ్యవస్థాపకులు, ఆవిష్కర్తలు మరియు ప్రభుత్వ ఏజెన్సీలతో సహావివిధ వాటాదారులను ఏకం చేసే వేదికగా 2023 నిలిచింది. ఈ సంవత్సరం ఈ కార్యక్రమం నేపథ్యం ఇన్నోవేషన్ ఎట్ ది బాటమ్ ఆఫ్ ది పిరమిడ్, గ్రామీణ ఆవిష్కరణలు, వ్యవస్థాపకతపై గణనీయమైన స్థాయిలో దృష్టిని కేంద్రీకరించింది. ఈ ప్రదర్శనను సత్యసాయి యూనివర్సిటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ వ్యవస్థాపకులు సద్గురు మధుసూదన్ ప్రారంభించారు.



జీవితకాల సాఫల్య పురస్కారం అందుకుంటున్న గల్లా రామచంద్రనాయుడు

రీహార్సల్ పరిశీలించిన ఎస్పీ

ముస్తాబైన తిరుపతి పోలీస్ పరేడ్ మైదానం



ప్రజాశక్తి- తిరుపతి సిటీ: ఆగస్టు 15న 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో పోలీస్ కవాతు రిహార్సల్ తిరుపతి జిల్లా ఎస్పీ పి.పరమేశ్వరరెడ్డి పర్యవేక్షణలో సోమవారం. స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమాన్ని ఎస్పీ పరిశీలించారు. రిహార్సల్స్‌లో భాగంగా ముందుగా సిబ్బంది నుండి జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకం ఎగురవేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం కవాతు పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్ ప్రదర్శన పరిశీలించి కవాతును నిర్వహించడంలో కొన్ని సూచనలు, మెళుకువలు పాటించవలసిన నియమావళిపై, జెండా వందనం, పోలీసు కవాతు నిర్వహించేటప్పుడు తీసుకోవాల్సిన బందోబస్తు, భద్రతాపరమైన ఏర్పాట్లను పరిశీలించి పోలీసు అధికారులకు పలుసూచనలు, సలహాలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ సమిష్టి కృషితో బృందాలుగా ఏర్పడి కష్టపడి పనిచేయడం వలన ఎలాంటి అద్భుతాలను సాధించవచ్చునో ఈ పోలీస్ కవాతును చూసి విద్యార్థులు, పిల్లలు నేర్చుకునే అవకాశం ఉన్నది. కావున రేపు జరగబోయే స్వాతంత్ర దినోత్సవ కవాతులో మరింత నూతన ఉత్సాహంతో పాల్గొని స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం పోలీస్ పెరేడ్ మైదానం పరిసర ప్రాంతాలను తనిఖీ చేసి, స్వాతంత్ర్య దినోత్సవ రోజున జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీస్ కవాతు, శకటాల ప్రదర్శన, తదితర వేడుకలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు కల్పించాల్సిన భద్రత, సౌకర్యాలను సమీక్షించి, ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై పోలీసు అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ లక్ష్మీ నారాయణ, దిశ డిఎస్పి కాటమరాజు, ఎఆర్ డిఎస్పిలు చంద్రశేఖర్, నందకిషోర్, లక్ష్మణరావు ఆర్ఐలు చంద్రశేఖర్, రెడ్డప్పరెడ్డి, నాగభూషణం, చలపతి, శ్రీనివాసులు ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇన్చార్జి మంత్రి, స్త్రీ శిశు సంక్షేమ వికలాంగుల వయోవద్ధుల శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ ప్రసంగం ఉందని, ఇందుకు సంబంధించి స్టేజీ అలంకరణ, నిర్వహణ సిట్టింగ్ అరేంజ్మెంట్స్ పకడ్బందీగా చేయాలని ఈ కార్యక్రమానికి విచ్చేసే ఆహూతులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, స్నాక్స్ అందజేయాలని కలెక్టర్ సగిలి షన్మోహన్, జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముందస్తు ఏర్పాట్లు పరిశీలనలో కలెక్టర్‌తో పాటుజిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్, జడ్పీ సిఈఓ ప్రభాకర్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ ఉమామహేశ్వర రెడ్డి, డిఆర్‌డిఎ పిడి తులసి, చిత్తూరు ఆర్‌డిఓ రేణుకా, తహశీల్దార్ మురళీ మోహన్, మునిసిపల్ కమీషనర్ అరుణ పాల్గొన్నారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్

అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం

చిత్తూరుఅర్బన్: భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు త్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిత్తూరు డిఆర్‌డిఏ పీడి తులసి తెలిపారు. ఆజాదిక అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా భారత 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం డిఆర్‌డిఏ జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీని పిడి ప్రారంభించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ అధికారులు వెంకటేష్ రవి, మధు, నాగేశ్వరరావు, సూరి, జిల్లా సమాఖ్య ప్రతినిధులు జయశ్రీ, మంజుల, నూర్జహాన్, సెల్వి పాల్గొన్నారు.



ర్యాలీలో డీఆర్‌డీఏ పీడీ